

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు మంగళవారం 21 నవంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ తెచ్చేది...

భూమాత కాదు..భూమేత.!



నల్లగొండ



నకిరేకల్

- మళ్లీ దళారీల రాజ్యమే...!!
- దిక్కుమాలిన ఇందిరమ్మ రాజ్యం
- ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెట్టాల్సి వచ్చింది
- ఉన్న తెలంగాణ ఉడగొట్టిందే కాంగ్రెస్
- చర్చ జరగాలి....ఆలోచించి ఓటు వేయాలి
- నకిరేకల్, నల్గొండ ప్రజా ఆశీర్వద సభలో కేసీఆర్

నవతెలంగాణ- మిర్యాలగూడ/నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ధరణికి బదులు భూమాత పోర్టల్ పెడతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అది భూమాత కాదని భూమేత అని దానివల్ల దళారీల, పైరవీకారుల రాజ్యం వస్తుందని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. సోమవారం నల్గొండ జిల్లాలోని నకిరేకల్, నల్గొండ నియోజకవర్గం కేంద్రాల్లో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. కాంగ్రెస్‌కు అధికార వస్తే ధరణి తీసేసి బంగాళాఖాతంలో చేస్తామని ఆ పార్టీ నాయకులు చెప్తున్నారని కాంగ్రెస్ పాలనలో భూముల రిజిస్ట్రేషన్ ఎలా జరిగాయో మీకు అందరికీ తెలుసనన్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. నోరులేని అమాయకుల భూములను కాజేసేందుకే ధరణి తీసేస్తామని చెప్తున్నారన్నారు. ధరణి లేకపోతే మళ్లీ దళారీల, పైరవీకారుల రాజ్యం వస్తుందని చెప్పారు. మోటేషన్ పట్టా కావాలంటే వాళ్ల చుట్టూ తిరగాలన్నారు. దీంతో అవినీతి పెరుగుతుందన్నారు. ధరణి ఉండడం వల్లనే రైతుబంధు వస్తుందని, అదష్టం బాగా లేక చనిపోతే ఐదు లక్షలు అందిస్తున్నామన్నారు. 1500 నుంచి 2 వేల కోట్లు నష్టం వచ్చిన రైతులు పండించిన పంటను 7500 కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలకు కరెంటు చాలని అంటున్నారు. మూడు గంటల కరెంటు వ్యవసాయానికి సరిపోతుందా అని ప్రశ్నించారు. ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తే 10 హెచ్ పీ మోటార్ పెట్టుకోవాలంటున్నారు. అది రైతుల దగ్గర ఉంటుందా... అది సాధ్యమౌతుందా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే దొంగల రాజ్యం ,దోపిడీల రాజ్యమని గుర్తు చేశారు. దిక్కుమాలిన ఇందిరమ్మ రాజ్యం మనకెందుకని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం మంచిది అయితే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు ▸ మిగతా 7లో...



మిర్యాలగూడలో ..

ఎర్ర జెండా ఎగరడం ఖాయం

- పదేండ్లలో భాస్కర్ రావు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి
- కౌన్సిలర్ గా పనికి రానోడు...ఎమ్మెల్యేగా ఎం చేస్తాడు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలి
- సీపీఐ(ఎం)కు అన్ని వర్గాల ప్రజల మద్దతు
- ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- మిర్యాలగూడ

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం మిర్యాలగూడలో ఎన్నికలు ధన బలం, ప్రజాబలం మధ్య పోరాటం జరుగుతుందన్నారు. అందులో ప్రజాబలం ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు దాదాపు ఖరారు అయ్యిందన్నారు. పదేండ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న భాస్కర్ రావు నియోజవర్గ అభివృద్ధి ఏం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. కౌన్సిలర్ గా పనికిరాని వాడు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏం చేస్తాడో మీరే అర్థం చేసుకోవాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పెట్టుబడి పెడుతున్నారని, గెలిచాక పదింతలు సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ అభ్యర్థి తాను చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో ఏం అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. డబ్బు ఉందని అహంకారంతో ఓట్లను కొనుగోలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు స్థానిక ఎమ్మెల్యే పై నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత ▸ మిగతా 7లో...

వయసు పైబడిన వారికి

హోం ఓటింగ్ సౌకర్యం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

80 సంవత్సరాలు పైబడిన, కదలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే(హోం ఓటింగ్ సౌకర్యం) కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. హోం ఓటింగ్ ద్వారా ఓటు వినియోగించు కుంటున్న విధానంను కలెక్టర్ కర్ణన్, సాధారణ ఎన్నికల పరిశీలకులు అవినాష్ చంపావత్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. నల్లగొండ పట్టణంలోని పెద్ద బండ కాలనీలో హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ నిర్వహిస్తున్న విధానం గురించి పోస్టల్ బ్యాలెట్‌ను, వారి పేర్లను, గుర్తులను పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కనగల్ మండలం ఎస్. లింగోటం (శేరి లింగోటం) గ్రామంలో అంగవైకల్యం గల మట్టపల్లి వెంకటరమణ ఇంటి వద్ద ఓటు వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. . ఓటింగ్ వేసే కంపార్ట్‌మెంట్ వద్ద మాత్రం ఎలాంటి వీడియో గాని, ఫోటోలు గాని తీయరాదని గోప్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి, కనగల్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



విరిగిన సాగర్ ఎడవకాల్వ ఎస్‌కేఫ్ షటర్స్

- వరద తాకిడికి నీటమునిగిన వరిపంట
- 200 ఎకరాల్లో పంట నష్టం

▸ వివరాలు మెయిన్‌లో..

ఒక్క ఛాన్స్ కాంగ్రెస్‌కు ఎందుకివ్వాలి

- 50ఏండ్లు వారే అధికారంలో ఉన్నారు
- రాష్ట్రానికి ఏం చేసింది
- రోడ్ షోలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-యాదగిరిగుట/వలిగొండ

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రచారం చేస్తున్నారని, వారికి ఎందుకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలో ప్రజలే అడగాలని ,50 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టే అధికారంలో ఉన్న రాష్ట్రానికి ఏం చేసిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు .సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిల గెలుపును కోరుతూ యాదగిరిగుట్ట పట్టణకేంద్రంలో , వలిగొండ మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్‌షో సభల్లో ఆయన ప్రసంగించారు. పదేండ్ల కింద కాలిపోయిన మోటార్లు ట్రాన్స్‌ఫార్మర్లే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. 2014లో యాదగిరిగుట్ట ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో చూస్తే సరిపోతుందని తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ కూడా ▸ మిగతా 7లో...



2

నవతెలంగాణ

నల్లగొండ

మంగళవారం నవంబర్ 21, 2023 | www.navatelangana.com



రంగన్న గెలుపును ఎవరూ ఆపలేరు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రంగన్న గెలుపును ఎవరూ ఆపలేరని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికర్ మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని బంగారిగడ్డలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి రంగన్న కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఎంతోమంది పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇప్పించారని తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసే వారని చెప్పారు.రంగన్న గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు రంగన్న కు మద్దతు తెలుపులన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బీబమ్మ, శ్రీను పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు.. ఈ కష్టాలు..?

- హామీలకే పరిమితమైన చిన్నగూడెం వంతెన
- ఎన్నికల్లో మంత్రి హామీ ఇచ్చినా.. నెరవేరని వైనం
- మాయ మాటలతో మభ్యపెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- రైతులు రూ.2 లక్షలతో సొంతంగా తాత్కాలిక వంతెన ఏర్పాటు
- ఎన్నికల ముందు హడావిడిగా శిలాఫలకం



నవతెలంగాణ-పెద్దవూర

వాగుపై వంతెన నిర్మాణం విషయంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో.. రైతులే తమ సొంత ఖర్చులతో వంతెన నిర్మించుకున్నారు. వాగు దాటేందుకు ఎవరూ ఇబ్బందులు పడకూడదని రెండు లక్షల చందాలు పోగు చేసుకుని ఈ మంచి కార్యానికి కృషి చేశారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చిన్నగూడెం వాగుపై గ్రామస్థులు వంతెన ఏర్పాటు చేసుకున్నారు. ఉప ఎన్నికల్లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి పెద్దగూడెం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఆరు నెలల్లో వాగుపై వంతెన ఏర్పాటు చేస్తామని హామీ అప్పట్లో ఇచ్చారు. ఇప్పటి రెండేళ్లు డేళ్లు పూర్తయినా కలగానే మిగిలింది. ఇన్నాళ్ళు ఎదురు చూసి అలసిన రైతులు ఎకరానికి రూ.1,000 చొప్పున చందాలు వేసుకొని రెండు లక్షలతో గత ఏడాది వేసవికాలంలో సొంత ఖర్చులతో వాగుపై తాత్కాలికంగా వంతెన ఏర్పాటు చేసు కున్నారు. పెద్దగూడెం చిన్నగూడెం రైతులు వాగు దాటడానికి నిత్యం రైతులు, నానా అవస్థలు పడేవారు. వాగు అవతల 400 ఎకరాలు రైతుల పొలాలు ఉన్నాయి. వారంతా వాగులోనుంచి నడుముల లోతుకు పైగా నీటిలో నడచుకుంటు వెళుతున్నారు. వర్షాకాలంలో రోజుల కొద్దీ వ్యవసాయ పనులకు రైతులు వేళ్ళని పరిస్థితి ఉంది.

మంత్రి ఇచ్చిన హామీ ఉత్తదేనా..?

ఉప ఎన్నికల్లో జిల్లా మంత్రి ఇచ్చిన హమీ అమలు కాలేదు.పెద్దగూడెం చిన్నగూడెంలో దాదాపు 40 శాతం రైతుల పంట పొలాలు వాగు పైనే ఆధార పడి వున్నాయి. పొలాలు అన్నీ వాగు అవతలే ఉన్నాయి. వాగు దాటాలంటే నానా తంటాలు పడుతున్నారు. దాంతో ఏండ్లకొద్ది రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. రైతులు పొలాల దగ్గరకు వెళ్లాలంటే వాగు దాటి పోవాల్సిందే. మగవాళ్ళు నడుముల లోతు వరుకు వస్తున్న నీటిలో నడుచుకుంటూ వెళుతున్నామని ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ వెళుతున్నామని వాపోతున్నారు. ఇక మహిళలు పరిస్థితి మరీ దారుణంగా మారింది. నడుము లోతు నీటిలో అష్టకష్టాలు పడుతూ నడచు కుంటూ వ్యవసాయ పనులకు వెళుతున్న పరిస్థితిని సూసున్నా పాలకులకు జాలికలగడం లేదు. ఎడ్లబండ్లు, మోటార్ వాహనాలు వాగు దాటాలంటే నరకప్రాయమే. మంత్రి జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అంద జేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఆరునెలల్లో వాగుపై వంతెన నిర్మిస్తామని హామీకుడా ఇచ్చారని గ్రామ ప్రజలు తెలిపారు. హామీ ఇచ్చి రెండేళ్లు దాటినా ఇంతవరకు సమస్య అలాగే ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత వర్షాకాలంలో బారివర్షాలకు గూనలు, మట్టి కొట్టుక పోయాయి. మళ్ళీ 30 వేలు ఖర్చుచేసి కొట్టుక పోయిన గూనలు తెచ్చి ఏర్పాటు చేశారు. మళ్ళీ ఈసారి వర్షాకాలం వర్షాలకు మళ్ళీ రెండవ సారి కొట్టుక పోయే ప్రమాదం ఉందని ఎన్నాళ్ళు ఈ కష్టాలు అనుభవించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు అవతల ఐదుఎకరాల నుంచి 10 వరుకు ఉన్న రైతులు 70 మంది, ఎకరం నుంచి రెండు ఎకరాలలోపు ఉన్నోళ్లు 200 మందికి పైగా ఉన్నారు. వీరంతా తమ పొలాలకు చందాలు వేసుకొని తాత్కాలిక కల్వర్టును ఏర్పాటు చేసుకున్నారు.

రూ.2 కోట్ల 80 లక్షలతో ఎస్టిమేషన్

గత ఏడాది పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ లు వాగును పరిశీలించి రూ.2 కోట్ల 80 లక్షలకు ఎస్టిమేషన్ వేశారు. సంవత్సరంన్నర అయినా ఇంతవరకు ప్రజాప్రతినిధులు ఎవ్వరు పట్టించు కోవడం లేదు. ఈ సారి వాగుపై వంతెన నిర్మించిన తరువాతనే ఓట్లు వేస్తామని లేకుంటే ఎన్నికలు బహిష్కరిస్తామని గ్రామస్తులు ముక్త ఖంఠంతో కోరుతున్నారు.

వాగులోనుంచి భయం భయంగా వెళ్లాల్సి వస్తుంది: నడ్డి శివకృష్ణ యాదవ్ (చిన్నగూడెం)



వర్షాకాలంలో నడుములలోతుకు పైగా నీళ్లు వస్తాయి. భారీ వర్షము వస్తే పది రోజుల పాటు వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుంది. నడుము లోతు నీళ్లలో వెళ్లాలంటే భయం భయంగా వేలుతున్నాము. ఎప్పుడు ఏమవుతుందోనని భయపడుతున్నాము. ఈ సమస్యను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు.

తాత్కాలిక వంతెన ఏర్పటు చేసుకున్నాము: కట్టే బోయిన శంకర్ యాదవ్ (పెద్దగూడెం)



రెండు లక్షలు చందాలు వేసుకొని రైతులు అందరం తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసుకున్నాము. మరో రెండు లక్షలతో వాగు అవతల పొలాల వరకు మట్టి రోడ్డు వేసుకున్నాము. గత వర్షా కాలంలో వరదలకు గూనలు కొట్టుక పోయాయి. మళ్ళీ30 వేలు చందాలు వేసుకొని మట్టిపోసి గూనలు వేశాము. ఎప్పుడు చెప్పిందే చెప్పి మాయ మాటలతో మభ్యపెట్టాలని సూస్తున్నారే తప్పు చిన్న గూడెంలో ఇంతవరకు 10 ఏళ్ళుగా ఏ అభివృద్ధి పనులు జరుగలేదు.



ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ఎన్నికల ముంగిట కెసిఆర్ చేసిన ప్రసంగం ఆ పార్టీ శ్రేణులు, ప్రజలను ఆకట్టుకుంది. ప్రధానంగా కాంగ్రెస్ పై విమర్శనాస్త్రాలు సంధించిన సమయంలో ప్రజలు చప్పట్లు కొట్టి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభ మైదానం జనసంద్రన్ని తలపించింది. సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ నల్లగొండను దత్తతకు తీసుకున్న పని ఇంకా అయిపోలేదని ఈసారి గెలిచిన వెంటనే నల్లగొండలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 1400 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కంచర్ల భూపాల్ రెడ్డి ప్రజల మనిషి అని గెలిచినా ఓడినా ప్రజల మధ్యనే ఉంటాడని అన్నారు.

నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి గోస తీసిన నల్లగొండలో రెండున్నర సంవత్సరాలలో కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేశామని తెలిపారు. కెసిఆర్ 2018లో నల్లగొండను దత్తత తీసుకుంటానన్న ఒకే ఒక పిలుపుతో గెలిపించారని, మరి ఇంత అభివృద్ధి చేయడం కోసం మరోసారి అవకాశం కనిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. నల్లగొండ నియోజక వర్గం 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఇంకా 750 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు ఈ పనులన్నీ పూర్తి కావాలంటే నల్లగొండ గడ్డపై గులాబీ జెండా మరోసారి ఎగరవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలు వారి ఆశీస్సులు, దీవెనలు, చల్లని చూపు తనపై చూపాలన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి నల్లగొండ అభివృద్ధి కోసం రెండవసారి అవకాశం కల్పించి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన్ను గెలిపిస్తే నల్లగొండకు సేవకుడిగా రక్షకుడిగా ఉంటూ మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, రవీందర్రావు, మాజీ మంత్రి ఉమా మాధవరెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సందీప్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, చాడ కిషన్ రెడ్డి నిరంజన్ వలి, పాల్వాయి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్టు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా ప్రోగ్రాంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ప్రొఫెసర్ వెంకటరమణ నాసా కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం సుధాకర్, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, ప్రిన్సిపాల్ సుజిత, వైస్ ప్రిన్సిపల్ ఉపేందర్, సత్యనారాయణ, వీరయ్య పాల్గొన్నారు.

'బాలల హక్కుల రక్షణ బాధ్యత అందరిది'

ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బాలల. హక్కులను విశ్వ తీర్మానంలో పొందుపరిచిన విధంగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కులను అందించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పేర్కొన్నారు. సోమవారం యూనివర్సిటీలో నవంబర్ 20, 1989న అంతర్జాతీయ బాలల హక్కుల విశ్వ తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి ఆమోదించిన రోజును అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం జరుపుకొని హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞ ను రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం ఎప్పుడు మధుర స్మృతులతో నిండి ఉండాలి కానీ గాయాలతో కాదని అందుకు ప్రతి ఒక్కరూ స్పృహ కలిగి బాలల పట్ల బాధ్యతగా మెలగాలన్నారు . బాలలపై జరుగుతున్న హింస నానాటికి పెరిగిపోతున్న దృష్ట్యా విద్యావంతులు గ్రామస్థాయిలో చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి ఆకుల, అరుణ ప్రియ, జ్యోతి, వై ప్రశాంతి, దోమల రమేష్, స్పోర్ట్స్ కార్యదర్శి డా ఉపేందర్ రెడ్డి, డా మురళి డా శ్రీనివాసరెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపించండి

నవతెలంగాణ-నకిరేకల్



పేదల హక్కుల కొరకు పోరాటం చేసే ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలని సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సోమవారంమండలంలోనీ సిపిఎం పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు విజయాన్ని కాంక్షిస్తూ ఓగోడు, నడిగూడెం, వల్లభాపురం, పాలెం, నోముల, నెల్లిబండ, గొల్లగూడెం గ్రామాలలో అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం పేదల ప్రజల తరపున పోరాటం చేసేది ఎర్రజెండా, పేద ప్రజల వెంట ఉంటూ ఇంటి స్థలాల కోసం మండలంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని కేసీఆర్ హామీలు నీటి మూటలుగా మారాలి ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పోయి బీఆర్ఎస్ గా మారి మాటల ప్రభుత్వమే గాని చేతుల ప్రభుత్వం కాదని అన్నారు. సిపిఐ ఎం పార్టీ అభ్యర్థి బొజ్జచిన్న వెంకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, కూలీల హక్కుల కోసం పోరాటం చేసింది సిపిఐఎం పార్టీ ఒకటేనని పేర్కొన్నారు. అలాంటి పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండలంలో రైతులకు వ్యవసాయానికి నీళ్లు అందడం కోసం పోరాటం చేశామని, నిస్వార్ధ ప్రజా సేవకుడినైనా తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలను లేవనెత్తి వారి గొంతుకను అవుతానన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మల్లేష్, లకపక రాజు, కొప్పుల అంజయ్య, ఏ సైదులు, ఎరుకలి అంజయ్య, లగిశెట్టి శ్రీను, చిట్టి పాక విజేందర్, ఒంటెపాక కృష్ణ, గుడుగుంట్ల బుచ్చి రాములు పాల్గొన్నారు.

అదనపు బీఎంలకు ఎఫ్ఎల్‌సీ నిర్వహణ

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకు చేరుకున్న అదనపు బీఎంలను ఈవీఎం గోదాంలో పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ చేపట్టామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంలో చేపట్టిన ఎఫ్ఎల్‌సీ అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, ఏ.వెంకట్ రెడ్డిలతో పరిశీలించారు. ఆయా నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున అదనపు బీయూలను తెప్పించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12 మంది ఈసీఐఎల్ ఇంజనీర్లతో చేపటామన్నారు.తదుపరి నియోజక వర్గాలకు పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, బీజేపీ నుండి అబిద్, కాంగ్రెస్ నుండి కర్నాకర్, బీఎస్పీ నుండి స్టాలిన్ పాల్గొన్నారు.

మల్లులక్ష్మీ ప్రచార పర్యటనను విజయవంతం చేయండి



నవతెలంగాణ-పాలకవీడు

పాలకవీడు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సోమవారం దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్‌రావు పాల్గొని మాట్లాడారు.మండలంలో ఈనెల 22వ తేదీన ఆ పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లు లక్ష్మి ప్రచార కార్యక్రమం ఉంటుందన్నారు. గుడుగుంట్లపాలెం, సింగారం,ఎల్లాపురం, పాలకవీడు,సజ్జాపురం, బెట్టతండా, పాడియా తండా,హనుమయ్యగూడెం,నాగిరెడ్డి గూడెం,బొత్తలపాలెం, అలింగాపురం గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు.సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారన్నారు.మహిళలు, వ్యవసాయ, కార్మికులు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి అన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి మల్లులక్ష్మీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు కే.నగేష్, మండల కమిటీ నాయకులు,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్, మల్లారెడ్డి, తోరికొండ వెంకటేశ్వర్లు, వడ్డే సైదయ్య, ముషం నర్సింహ, మాతంగి ఏసురత్నం, సీఐటీయూ నాయకులు నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఒంటికెక్కిన అభిమానం.. ఒళ్లంతా గులాబీమయం'

- వినూత్న తరహాలో అభివృద్ధి ప్రదాతకు స్వాగతం పలికిన అభిమాని

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మంత్రి జగదీశ్‌రెడ్డిపై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటి చెప్పాడు సూర్యాపేట మండలపరిధిలోని కేసారం గ్రామానికి చెందిన సందీప్ అనే అభిమాని, తాను అత్యంత ప్రేమించే సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రచారం నిమిత్తం, తమ గ్రామం కేసారానికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న సందీప్ అందరికంటే భిన్నంగా ఆహ్వానం పలకాలని ఉద్దేశంతో తన శరీరాన్ని 6 పింక్ కలర్‌గా మార్చుకొని గులాబీమయం చేశాడు.శరీరంపై నిట్టనిలువునా, జై జగదీశన్న అంటూ పెయింట్‌తో నినాదం రాయించుకొని, తన అభిమాననేతకు స్వాగతం పలకడం అందర్ని ఆకట్టుకుంది. సందీప్ అభిమానానికి మంత్రముగ్ధులైన మంత్రి సందీప్‌తో ఆప్యాయంగా మాట్లాడి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు.





మిల్లర్ల అభివృద్ధి కోసం రైస్ మిల్లార్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాటుపడాలి

- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొరిశెట్టి శ్రీనివాస్,
- ఘనంగా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-సూర్యాపేట

మిల్లర్ల అభివృద్ధికి సంక్షేమానికి జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేయాలని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మొరిశెట్టి శ్రీనివాస్ అన్నారు.సోమవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతా కలసికట్టుగా ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకొని సంఘంలో, సమాజంలో విజయవంతంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బోనాల రవీందర్, అధ్యక్షులుగా వెంపటి మధుసూదన్, ఉపాధ్యక్షులుగా కొండమీది గోవిందా రావు, ప్రధాన కార్యదర్శిగా దొంగరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా సుందరి నాగేశ్వర్ రావు, కోశాధికారిగా పస్య నవీన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల నాగార్జున, బొలిశెట్టి లక్ష్మీనర్సింహారావు, బ్రహ్మదేవర సీతయ్య, గవ్వా ప్రభాకర్, కొంపెల్లి నర్సిరెడ్డి, నీల సత్యనారాయణ, కసం జగన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కార్మిక వర్గాలకు సీపీఐ(ఎం) నిరంతరం వెన్నుదన్నుగా నిలిచి వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం జరిగే సాధారణ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.సోమవారం పట్టణంలోని అమరవీరుల భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు



ఇచ్చిన హామీలు వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.72 పరిశ్రమలలో కనీస వేతనాన్ని సవరించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు.రాజకీయ పార్టీలను వర్కర్స్ డిమాండ్లను మేనిఫెస్టోలో ఉంచాలని విజ్ఞప్తి చేసినా తమ పార్టీ మినహా ఏ పార్టీ మేనిఫెస్టోలో చేర్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు.సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు ఎలక సోమయ్యగౌడ్, గోవిందు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్టెజానయ్యపై దాడి చేసిన వ్యక్తులు రిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలపరిధిలోని గట్టికల్ గ్రామంలో ఆదివారం రాత్రి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గట్టికల్ వచ్చిన పొట్టి జానయ్య అతని అనుచరుడు చింత రమేశ్‌పై, గొడ్డలు కత్తులతోదాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సామ తిరుమలరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అఖిల్‌రెడ్డిపై వట్టెజానయ్య భార్య వట్టె రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు.

'అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

2014 ముందు సూర్యాపేటలో అదుపుతప్పిన శాంతిభద్రతలను కట్టడి చేసి ప్రశాంతవాతావరణం నెలకొల్పిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డికే దక్కిందని ఆయన సతీమణి సునీతా జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డికి మద్దతుగా సోమవారం పట్టణంలోని 22, 36వ వార్డులలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు..పుల్లారెడ్డి చెర్వును ట్యాంక్‌బండ్‌గా మారడంతో రాజీవ్ నగర్‌కు మంచి రోజులొచ్చాయన్నారు.గతంలో పాలించిన పాలకులు అభివృద్ధిని పక్కన పెట్టి వార్డులలో ఘర్షణలకే ప్రాధాన్యతనిచ్చారని ఆరోపించారు.జగదీశ్‌రెడ్డి జీవితం ప్రజాసేవకే అంకితమన్నారు.ఆయన్ను మరోసారి ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గండూరి ప్రవళిక ప్రకాష్, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్ , మోత్కూరి సందీప్, తండు సైదులు, గోనె అశోక్, సల్మా మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.



సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్ హుజుర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, శంకరమ్మ అన్నారు.చింతలపాలెం, గుడి మల్కాపురం, దొండ పాడు గ్రామాలలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే సైదిరెడ్డి గారికి, డప్పు చెప్పుళ్లు, కోలాటాలు, మంగళ హరతులతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు అందరికీ అమలవుతున్నాయన్నారు.ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందన్నారు.తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సీఎం కేసీఆర్ , మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు ప్రజల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటా

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు మరోసారి అవకాశం ఇస్తే ప్రాజెకులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు తాగునీరు అందించి నియోజవర్గంలోని ప్రజల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటానని మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రాధేయబడ్డారు. సోమవారం మండలంలోని కోతులారం, కల్వకుంట్ల చల్మెడ, కొంపెల్లి, చీకటిమామిడి, కచలాపురం, రావి గూడెం, జక్కల వారి గూడెం, సోలిపురం, తదితర గ్రామాలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయమని నియోజవర్గ ప్రజలు 2018లో గెలిపిస్తే 18 వేల కోట్ల కాంట్రాక్టుకు బీజేపీకి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గెలిపించమని ప్రజలు మోసం చేసేందుకు డబ్బుల సంచులతో వస్తున్నాడని మాయమాటలు నమ్మి మోసపోతే మళ్ళీ గోసపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, పగిళ్ల సతీష్ కుమార్, కోతులారం సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ గౌడ్, మాధగోని పరమేష్, డోకూరు వేణు, అయితగోని విజయ్, బోయపర్తిసురేందర్, ఏరుకొండ శీను, సైదులు, ప్రణయ్, వెంకన్న పాల్గొన్నారు.

పదేండ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం

- **సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్ రెడ్డి**

నవతెలంగాణ-పెద్దవూర



గడిచిన పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం అని, హామీలు ఇచ్చుడే తప్ప అమలు చేసింది ఏమీ లేదని నాగార్జున సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం త్రిపురారం మండలంలోని బడాయిగడ్డ, డొంకతండా, ఇస్లావత్ తండా, కాన్యా తండా, సీత్యా తండా, సూర్య తండా, మంగళ్ తండా, లోక్యా తండా, రూపులా తండా, హార్జా తండా, కూన్య తండా, అప్పలమ్మ గూడెం, రాజేంద్ర నగర్, బుడ్డి తండా, దుబ్బ తండా, బొర్రాయి పాలెం, అలవాల పహాడ్, మాటూరు, చెన్నాయి పాలేం, సత్యం పహాడ్ తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్ల నిధులు, నియామకాలు అంటూ అధికారం లోకి వచ్చిన కేసీఆర్ నీళ్ల పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని అన్నారు. నియమకాల పేరుతో వారి ఇంట్లో నలుగురికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి, జెడ్పిటీసి భారతి భాస్కర్, సర్పంచ్ మంగా కిషన్, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్ నాయక్, శివ నాయక్, సైదా నాయక్, ధనావత్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

కేసీఆర్ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-తుంగతుర్తి



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ,తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలపరిధిలోని మంచతండా, ధరావత్ తండా, నక్కభిక్షం తండా, లక్పతితండా, తెల్లకాకులతండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గాదరి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామాలకు దూరంగా కనీస వసతులు లేని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి, సకల సౌకర్యాలు కల్పించిన ఘనత కేసీఆర్ దేనన్నారు.వివిధ తండాల నుండి పార్టీలో యాకునాయక్ ఆధ్వర్యంలో చేరిన ధరావత్ శ్రీను, నవీన్, భాస్కర్, సంతోష్, శేఖర్ ,సుమన్, దేవ, నవీన్, చిరంజీవి, గణేష్, పూర్ణ,సోములుతో పాటు మరో 50 మందికి పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు.

ప్రజా నాయకులను గెలిపించండి

- **పార్టీలు మార్చే అవకాశవాదులను ఓడించండి**
- **మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి**

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడులో ప్రజా నాయకులను గెలిపించాలని, పార్టీలు మార్చే అవకాశవాదులను ఓడించాలని మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం, తంగడపల్లి, లక్కారం, చౌటుప్పల్ గ్రామాల్లో తనను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. నర్సిరెడ్డికి సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువకుల నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేసే తనను గెలిపించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వాలు అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలన్నీ కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా వచ్చినవేనన్నారు. కమ్యూనిస్టులు పోరాటాలు చేయడం వల్లే నేత, గీత కార్మికుల పింఛన్ పథకం వచ్చిందన్నారు. మునుగోడులో పోటీచేసిన బూర్జువా పార్టీల అభ్యర్థులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. చట్టసభలో పేదల గురించి మాట్లాడే వారే కరువయ్యారన్నారు. పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. 40 ఏళ్లుగా తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశానన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, నాయకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బత్తుల లక్ష్మయ్య, ఎర్ర ఊషయ్య, పర్నె ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, చీకూరి ఈదయ్యగౌడ్, మొగుదాల రాములు, బొడ్డు రాజుగౌడ్, ఎమ్‌డి.ఖయ్యూమ్, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, చింతకింది పాండుగౌడ్, బొమ్మకంటి కృష్ణ, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, తొర్పునూరి బాలకృష్ణ, నెల్లికంటి నర్సింహా, గుణమోని రాములు, కృష్ణ, లోకమోని మల్లేశ్, కలకుంట్ల శివ, బిక్షపతి, ఎమ్‌డి.రేష్మ పాల్గొన్నారు. సీపీఐ(ఎం)లో చేరికః చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఎమ్‌డి.జావిద్‌తోపాటు మరికొంతమంది యువకులు సోమవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పేదలకు అండ ఎర్ర జెండా అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

- **కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ -బొమ్మలరామారం

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పదేండ్లు కేసీఆర్ అవకాశం ఇచ్చారని, ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం బొమ్మలరామారం మండలంలోని,కాజీపేట,యావాపూర్,జలాల్ పూర్,తూముకుంటా, బండకాడి పల్లి,రామలింగంపల్లి,రంగపురం,ప్యారారం,గజ్జరాళ్ల తాండ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం పెద్ద పర్వతపురం గ్రామ సర్పంచ్ రెడ్డబోయిన లక్ష్మీనర్సయ్య,జలాల్ పూర్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య,సీనియర్ లీడర్ బిరప్ప కు కాంగ్రెస్ పార్టీ చేరారు.వారికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న బొమ్మాలరామరం అభివృద్ధి కాలేదని మండలంలోని రోడ్లు నాణ్యతగా వేస్తామని అన్నారు.గ్రామాల్లో ఉన్న పాఠశాలలో అభివృద్ధి చేసి ఉన్నత విద్యను అందిస్తామని తెలిపారు.మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ...కేసిఆర్ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఎందరో నిరుపేదలు ఇండ్లు లేక రోడ్లపై జీవనం సాగిస్తున్నారని కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకుండన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అవకాశం ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- **బీఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్**

నవతెలంగాణ-మునగాల

అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అ భ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు.సోమవారం మండలంలోని గణపవరం,తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి ఓట్లు వేస్తే మళ్ళి చీకటి రోజులు తప్పవని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినా ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదన్నారు.కరోనా కష్టకాలంలో కంటికి కనిపించిని వారు నేడు ఓట్ల కోసం గ్రామాల్లో తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, విద్యుత్ రంగాలను గణనీయంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. తమ కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి ప్రజలు కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మరని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల వారు బాధలు పడ్డారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజకు అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తనను మరోసారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్,మండల అధ్యక్షులు తొగరు రమేష్, మునగాల తాడువాయి సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కోదాడరూరల్ : కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కీలక నేతలు ఒక్కక్కరిగా బీఆర్ఎస్‌లోకి క్యూకడుతున్నారన్నారు.తాజాగా గులాబీ గూటికి మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ తెప్పని శ్రీనివాస్‌రావు, మాజీ కౌన్సిలర్ జమ్ముల లావణ్య ప్రసాద్, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి మునగ నరేష్ బీఆర్ఎస్‌లో చేరారు.వారికి బొల్లం కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి , కాంగ్రెస్‌కు చెందిన వారు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారన్నారు.అనంతరం పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంగయ్య అనారోగ్యంతో ఉన్నారని తెలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంగయ్య సేవలను, పార్టీకి ఫుల్ టైం పనిచేయాలని కోరారు.వెంగయ్య ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ ఆవుల రామారావు, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్, సుశీల రాజు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, తుమ్మలపల్లి భాస్కర్, తుపాకుల భాస్కర్ పాల్గొన్నారు.

c m y k

కమ్యూనిస్టులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కమ్యూనిస్టులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అందుకోసం ప్రశ్నించే గొంతు లయిన కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఉందని నల్లగొండ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కనగల్ మండలంలోని దోరేపల్లి, పగిడిమర్రి, శబ్దలాపురం, రేగట్టే, కురంపల్లి, పోనుగోడు, ఎడవెల్లి, బోయినపల్లి, బుడిమర్లపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకపక్షంగా పరిపాలన చేస్తున్న కేసీఆర్ ప్రతిపక్షం లేకుండా చేస్తున్నారని దీంతో నియంతృత్వం పెరిగే ప్రమాదం ఉందని ఆరోపించారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. నలగొండ నియోజకవర్గానికి సాగు, త్రాగునీరు అందాలంటే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఒకటే ఏకైక మార్గం అని కమ్యూనిస్టులు అనేక పోరాటాల నిర్వహించి సాధించిన ఘనత కమ్యూనిస్టులు అదే అన్నారు. ఈరోజుల్లో ఓటర్లను డబ్బులు, మద్యం పోసి ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నీతికి, అవినీతికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో నిజాయితీగా ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న సిపిఎం సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ పేదల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేస్తున్నది సిపిఎం మాత్రమేనని ప్రజలు సిపిఎం ని ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు లింగస్వామి, అక్రమ్, మున్నా ముత్యాలు, సుల్తానా, బ్రహ్మానంద రెడ్డి, శివ, నరసింహ, పరమేశతదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని వేములకొండ గ్రామంలో ప్రచారంలో భాగంగా అఖిల భారత యువజన సమాఖ్య కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీపీఐ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర దేశ రాజకీయాలు ఏ విధంగా ఉన్నాయో బీజేపీ బీఆర్ఎస్ ని ఎందుకు ఓడించాలో ఈ కరపత్రంలో చాలా సారాంశం ఉందన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ ,ఏఐవైఎఫ్ నాయకులు సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, సలిగంజి కృష్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,ఎండి ఇమ్రాన్, సిపిఐ నాయకులు,ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య, శ్యామల శోభన్ బాబు,తాల్క యాదగిరి, గాజుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించి.. అవకాశమివ్వండి

- సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-చిలుకూరు



ఒక్కసారి ఆశీర్వదించి అవకాశమివ్వాలని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యేఅభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మండలంలోని మాధవగూడెం ,కొండాపురం, జెర్రిపోతు లగూడెం, ఆచార్యులగూడెం, చిన్నారి గూడెం, పోలనగూడెం, బేతవోలు గామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ పేద బడుగు, బలహీన వర్గాలలో మార్పు రాలేదన్నారు. దానికి కారణం ప్రజలు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఎన్నుకోవడంలో విఫలం కావడమేనన్నారు.పేదలలో మార్పు రావాలంటే పేద బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కోరారు.ఎన్నికలు రాగానే బీఆర్ఎస్,బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఓట్లకోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలను వెదజల్లుతున్నారన్నారు.సీపీఐ(ఎం) అభ్యర్థులను ఒక్కసారి అసెంబ్లీకి పంపిస్తే నిరంతరం పేద బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు.అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు లేకపోవడంతో ప్రజల సమస్యలు చర్చకే రావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టగడుపుల ముత్యాలు ,సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, జె.నర్సింహారావు, నాగాటి చిన్నరాములు, నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, గట్టు లింగయ్య, పిల్లి వీర మల్లయ్య, పెద్దపాటి కిరణ్,బత్తిని అలివేలువెంకటయ్య బచ్చలకూర స్వరాజ్యం, ఆరే రామకృష్ణారెడ్డి, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌కు పంపాలి

- పదేండ్లలో పేదలకు అందిందని సంక్షేమం
- కాంగ్రెస్ నాయకుడిది శవ రాజకీయాలు
- ప్రచార సభలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కేసీఆర్‌ను ఈ ఎన్నికలో ఓడించి ఫామ్ హౌస్‌కు పంపాలని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బంగారిగడ్డలో ప్రచారం నిర్వహించారు. మహిళలు ఎదురువెళ్లి పూలమాలలతో, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల దొంగలు వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు పదేళ్లుగా స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గన్నీ పట్టించుకోకుండా సొంత పనులకు అధికారాన్ని ఉపయోగించుకున్నారన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములను కాజేసిన కోట్ల రూపాయలు దండుకుంట్లనట్లు ఆరోపించారు. ఏ రోజు ప్రజల కోసం పని చేయలేదని, కనీసం ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. సేవ ముసుగులో మరొకరు రాజకీయం చేస్తున్నారని పల్నాడు కమలహాసన్ గా నటిస్తున్న దన్నారు. వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే నిజం ఆ వార్డును చూసిన పాపాన పోలేదని ఆరోపించారు. కౌన్సిలర్ గా ప్రజా సమస్యలను పట్టించుకోని ఆ నాయకుడిని ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఏం చేస్తాడని ధ్వజమెత్తారు. వాళ్ళను గెలిపిస్తే అసెంబ్లీలో చివరి బెంచీలో కూర్చుం టారని అదే తనను గెలిపిస్తే ప్రతిపక్ష నాయకుడిగా ముందు పెంచిన కూర్చొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకొస్తా అన్నారు. పదవుల కోసమే రాజకీయం చేస్తున్నారని దానికోసం ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో మారెందుకు వెనకాడరని అలాంటి నాయకులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాటలేదు చేసే నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, కార్యదర్శులు భవాండ్ల పాండు, డా. మల్లు గౌతమ్ రెడ్డి, మల్లయ్య, బీబమ్మ, ఇడ్లి బండి శ్రీను, నక్క వెంకటేశ్వర్లు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యవాదులంతా సీపీఐ(ఎం)తో కలిసి రావాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను బలపరుస్తూ ప్రజాస్వామ్యవాదు లంతా కలిసి రావాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుత్తి కొడవలినక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని వేగంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల పోరాడేది కేవలం కమ్యూనిస్టులు అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు గతంలో ప్రజాసమస్యలు పట్టుమని పదినిమిషాలు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్థావించలేక పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో గెలుపు ఓటములతో సంబంధంలేకుండా దశాబ్దాలుగా ప్రజాసమస్యల పరిష్కారం కోసంపోరాడుతున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జ చిన్న వెంకులు మనముందు ఉన్నాడని ఆయన గుర్తు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా దళిత, గిరిజన వాడల్లో ప్రత్యేకంగా అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాం.ముస్లీం, క్రైస్తవ మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం అండగా నిలబడతామన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు తీసుకువచ్చి ఆదుకుంటాం అని చెప్పారు. రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలుగా ఏర్పాటు చేయిస్తాం. ప్రతి మండల కేంద్రంలో పిహెచ్సీ ఆస్పత్రిని 40 పడకలుగా ఏర్పాటు చేస్తాం.24 గంటలపాటు వైద్య సదుపాయంఅందు బాటులోకి తెస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పె ద్దులు వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ దండు రవి నన్నే సాబ్, నాగరాజు, జాలా యాదమ్మ, ఐలయ్య యాదగిరి రెడ్డి కొమ్మనబోయిన సైదులు, దండు నాగరాజు, నాగ చారి, సత్తయ్య భగవంతు రెడ్డి, మాడగొని సైదులు, శీను నరేష్ గోపి రామ లింగయ్య పాల్గొన్నారు.

వేములకొండ పీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రిగా మారుస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండరూరల్



భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కొండమడుగు నరసింహను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా మార్చి 24 గంటల వైద్య సౌకర్యం అందిస్తామని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి,వేముల కొండ, వెంకటాపురం, వెలువర్తి,తుర్కపల్లి, సుంకిశాల గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములకొండ ప్రాంతంలోని గ్రామాల ప్రజల సమస్యల పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గోపరాజుపల్లి నుండి నుండి దుప్పెళ్ళి వరకు బీటీ రోడ్డును నిర్మాణం చేయలేక పోయారని విమర్శించారు. వేములకొండ లో ఉన్న ప్రాథమిక ఆస్పత్రినీ 30 పడకల హాస్పిటల్ గా మారుస్తామని 24 గంటల వైద్య సేవలు అందిస్తామని చెప్పిన హామీని విస్మరించారని, వేములకొండలో ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని చెప్పి విస్మరించారని విమర్శించారు. వెంకటాపురం పల్లెర్ల స్టేజి వరకు గల రోడ్డులో బీటీ రోడ్డుగా మారుస్తామన్నారు. మూసి ప్రక్షాళన కోసం కృషి చేసి ఈ ప్రాంత ప్రజల యొక్క సమస్యలను పరిష్కరిస్తామని వేములకొండ గుట్ట అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,గడ్డం వెంకటేశం,గుండు వెంకట నర్సు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్యారి రామ చంద్రర్,తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కవిడే సురేష్, కర్ణ కంటి యాదయ్య ,కొండే కృష్ణయ్య, కలుకూరి ముత్యాలు, శాఖ కార్యదర్శులు ఏనుగుల నరసింహ, కంబాలపల్లి మహేష్, వెల్మ కన్నె బాలరాజు,గూడూరు వెంకట నరసింహారెడ్డి, కోలగాని వెంకటేశం, నాయకులు సిర్పంగి శ్రీరాములు,రాధారపు మల్లేశం,పిట్టల అంజయ్య, ధర్మాచారి,పల్సం స్వామి, గాజుల మల్లయ్య, వెంకటేశం,కాడిగళ్ళ రాకేష్, సలిగంజి నరసింహ,రుద్రపల్లి లింగయ్య,నారి రామస్వామి,సలిగంజి వెంకటేశం,కంబాలపల్లి వెంకటేశం,గాజుల పద్మ,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన ,గోదావరి జలాల సాధనకోసం సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మూసీ ప్రక్షాళన గోదావరి జలాల సాధన కోసం సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు.'భువనగిరి మండల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రవహిస్తున్న మూసి కలుషితమై కాలకూట విషమంగా మారిందని గత్యంతర లేక ఈ నీటిని ప్రజలు పండించుకుంటున్నారని, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. చెడు నీరు ద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు తీవ్రతమవుతుందని క్యాన్సర్ లాంటి భయంకరమైనటువంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ప్రజలకు ఆ నీటిలో దిగిన వెంటనే ఒంటినిండా దురద వస్తుందని, మత్స్య సంపదకు కూడా నష్టం జరుగుతున్న ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం పట్టింపు లేదని బీజేపీప్రభుత్వం నమామి గంగా పేరుతో 20 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గంగానదిని ప్రక్షాళన చేసింద్రు కానీ మూసి ప్రక్షాళన కోసం కేంద్రం జల సంఘం నుండి జలశక్తి అభియాన్ కింద నిధులు ఏమాత్రం కేటాయించడం లేదనారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ రెండు ప్రభుత్వాలు జిల్లా ప్రజల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందనీ ఆరోపించారు. గోదావరి జలాల్లో అందించి బస్వాపురం రిజర్వాయర్ ద్వారా బీబీనగర్ వలిగొండ కింది ప్రాంతంలో ధర్మారెడ్డి పల్లి ,బునాది గాని, భీమ లింగం కాల్వలోకి ఆసిఫ్ నగర్లోకి గోదావరి జిలాలు అందించడం కోసం జరగబోయే ఎన్నికల్లో సీపీఐ(ఎం) గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ ని గెలిపించాల్సిందిగా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రఘు పాల్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరు మల్లేశం, పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, జిట్టా అంజిరెడ్డి, సిల్వేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదయ్య,, కూకుట్ల కృష్ణ, సుబ్బురు పోచయ్య, కళ్లెం లక్ష్మీనరసయ్య ఉడుత విష్ణు ,మధ్యపురం బాల నరసింహ, మచ్చ భాస్కర్ లు పాల్గొన్నారు.

పైళ్ల మన్వితరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



భువనగిరి నియోజకవర్గం లో ప్రతి పల్లెను ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చూసి భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పైళ్ల శేఖర్ రెడ్డి కుమార్తె మన్విత రెడ్డిఅన్నారు సోమవారం మండల పరిధిలోని ముక్తాపూర్ ఆయా గ్రామాలలో ఇంటింటి టిఆర్ఎస్ నాయకులతో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి పట్టణ శాఖ అధ్యక్షులు సీత వెంకటేశం ఇంచార్జి తడక రమేష్ కౌన్సిలర్ కొంగరి కృష్ణ వేణుగోపాల్ రెడ్డి భాను చంద్రం రాజిరెడ్డి రాజమౌళి పార్టీ నాయకులు పాల్గొన్నారు .

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో తాళ్లపల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చదడం జరిగింది. వారి కుటుంబానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి, కార్యదర్శి భూపతి బాలకిషన్, కోశాధికారి భూపతి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు భూపతి మోహన్, సభ్యులు తాటికాయల ప్రసాద్, భూపతి శ్రీకాంత్, మోత్కుపల్లి భానుచందర్, తాళ్లపల్లి శ్రీకాంత్ ,తాటికాయల సిద్దులు, తాళ్లపల్లి సిద్దులు, భూపతి దుర్గయ్య, తాళ్లపల్లి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

బీఆర్ఎస్‌కు శ్రీనివాస్ నేత రాజీనామా

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని సోమవారం కేటీఆర్ కు పంపించారు.2014 సంవత్సరంలో నేలపట్ల చేనేత సహకార సంఘానికి అధ్యక్షులు ఎన్నికై జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైనాను.బీ ఆర్ఎస్ పెద్దలు రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని పిల్లలమర్రి శ్రీనివాస్ నేత అన్నారు.త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని తెలిపారు.

వట్టే జానయ్యపై దాడి హేయమైన చర్య

- గొల్ల, కురుమ వేరు కాదు
- **ఆలేరులో బీర్ల ఐలయ్య గెలుపుకు గొల్ల కురుమలంతా కృషి చేయాలి**



నవతెలంగాణ-బొమ్మలరామరం

సూర్యాపేటలో బిఎస్పి అభ్యర్థి వట్టే జానయ్య పై కత్తిపోట్లతో దాడి చేయడం హేయమైన చర్యని మాజీ జెడ్పీసీటీ సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ రాష్ట్ర కేవైసీ మహిళా అధ్యక్షురాలు జిన్ని వెన్నెల, యాదవ విద్యావంతుల మండల అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ అభ్యర్థులను బీఆర్ఎస్‌కు చెందిన వారు దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. ఆ ఈనెల 22వ తేదీన తుర్కపల్లి మండలంలో బీర్ఎస్ పార్టీ నిర్వహించే యాదవ సమ్మేళనానికి యాదవులు ఎవరు పాల్గొనద్దన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు అందే మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, గుంటి నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కృష్ణ యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీ లో ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజ్ ప్రతిభ



నవతెలంగాణ-భువనగిరి

నవంబరు 17 18 19 తేదీలలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్లగొండ పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల ప్రథమ స్థానాన్ని పొందింది. గెలుపొందిన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి .రమేష్ మాట్లాడుతూ తమిళనాడులోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో డిసెంబర్ 23 నుంచి 27 వరకు జరగబోయే సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి టోర్నమెంట్లలో మన యూనివర్సిటీ తరపున వాలీబాల్ టీం లో మన కళాశాలకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం హర్షించదగినదని కొనియాడారు. డిగ్రీ విద్యార్థులైన అనిల్, గణేష్, సాయి తేజ, అరుణ్ కుమార్, విజయ్ కుమార్ లను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ బి.పాండురంగం ప్రత్యేక శిక్షణ నిచ్చి యూనివర్సిటీ స్థాయి పోటీలకు సంసిద్ధం చేశారు. గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. సుఖేష్‌రెడ్డిగారు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. గెలుపొందిన వారితో కోఆర్డినేటర్ శ్రీపి. బాల్‌రెడ్డి, కే. కిష్టయ్య, ఎన్. సుధ అభినందించారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 22 నుండి 28 వరకు కర్ణాటక యూనివర్సిటీ పీజీ సెంటర్ లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి భువనగిరి పట్టణానికి చెందిన జాగృతి కళాశాల విద్యార్థి కే శ్రావణ లక్ష్మి ఎంపీ క జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి సూర్యనారాయణ రెడ్డి ఆమెను అభినందించి మాట్లాడారు. 10 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరాలకు జాతీయ సహస శిబిరాలకు రిపబ్లిక్ డే లకు సాంస్కృతి కార్యక్రమ శిబిరాలకు ఎంవి క్కైనట్ల తెలిపారు . ఎన్ఎస్-ఎస్ లో నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ వినూత్న ప్రచారం

- కష్టజీవుల నేస్తం సీపీఐ (ఎం) కు ఓటు వేసి గెలిపించండి
- వేముల సైదులు

నవతెలంగాణ-రామన్నపేట



సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న పెంకులు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఆ పార్టీ నాయకులు సైకిల్ కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుగల పార్టీ జెండాను, ప్లెక్సీ ని కట్టుకొని మైకు ద్వారా సైకిల్ పై వీధి వీధి తిరుగుతూ ఇంటింటికి వినూత్నతన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు వేముల సైదులు మాట్లాడుతూ కష్ట జీవులు, పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తేనే చట్ట సభల్లో ప్రజల పక్షాన మాట్లాడతారని ఆయన తెలిపారు. ఎన్నికలను డబ్బుమయంగా మార్చి ప్రజలను ప్రలోభాలతో మార్చి రాజకీయాలను కలుషితం చేస్తున్నారన్నారు. ఇప్పుడు డబ్బులు పంచి తర్వాత ప్రజల సొమ్ము దోచేస్తారు. ఓటర్లు ఆలోచించి నిత్యం ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం)అభ్యర్థి బొజ్జ చిన వెంకులును గెలిపిస్తె నర్రా రాఘవరెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండలం హన్మపురం, అనంతారం, తాజ్పూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగా ప్రకాష్, వనం ఉపేందర్ మాట్లాడుతూ వికలాంగుల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తూ వికలాంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తున్న ఆ సందర్భంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ కి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, హనుమపురం గ్రామ నాయకులు యాదగిరి, బండారి పోశయ్య, అనంతరం గ్రామ నాయకులు కటుకూరి బాలకిషన్ గౌడ్, పల్లెపాటి జాంగిర్, యాదగిరి, అబుల్ , ఎన్ బాలయ్య పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ విషయంలో ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్, బీజేపీలు



- అమరేందర్

నవతెలంగాణ-భువనగిరి

త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ మారుస్తే తప్పకుండా తమ మద్దతు కొలుపుల అమరేందర్ త్రిబుల్ ఆర్ విషయంలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తమ రాజకీయ లబ్దికోసం ప్రజలను రెచ్చగొట్టి కేసుల పాలు చేశారని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుల పాలైన మన బోయిన బాల నరసింహతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయగిరి ప్రాంత అభివృద్ధి కోసం ప్రస్తుత టీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కలెక్టర్ ఆఫీస్ తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గా బీసీ ముదిరాజ్ బిడ్డ ఎనబోయిన ఆంజనేయులకు కు, వైస్ చైర్మన్ గా దళితుడికి చింతల కిష్టయ్యకు ఇచ్చి ఈ ప్రాంత అని అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు డబ్బుల మదంతో అమాయక ప్రజలను రెచ్చగొట్టారని తెలిపారు. క్యాబినెట్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కారుపై అటాక్ చేసినందునే కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అమాయక ప్రజలను అరెస్టు చేయించారని ఆవేదన వ్యక్తపరిచారు. భూములు ఉన్న తంగళ్ళపల్లి రవికుమార్ భూములు అందులో పోయాయని తెలిపారు. అతను ప్రజలను రెచ్చగొట్టాడని విమర్శించారు. మనబోయిన బాల్ నరసింహ కు యాదగిర్లకు భూములు లేవని కానీ రైతులకు బేడీలని పేర్కొనడం బాధాకరమన్నారు. ఆంజనేయులు ఆయన కుటుంబీకులు ఇతర ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నాడు జరిగిన విషయాలు తనతో చెప్పి పంచుకున్నారని తెలిపారు. వారు కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన సిపిఐ నియోజకవర్గ నాయకులు తెడ్డు. ఆంజనేయులు పటేల్, కుమారుడు తేడ్డు. శ్రావణ్ కుమార్ పటేల్, వివాహము శిరీషతో జరగగా , సోమవారం రిసెప్షన్ వేడుకలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా. శ్రీరాములు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అతిథులు హాజరై, నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బంధుమిత్రులు నృత్యాలు చేశారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క.వెంకటేష్ , ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
నల్లగొండ రీజియన్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ తెచ్చిది...భూ మాత కాదు..భూమేత.!

మొదటిపేజీ తరువాయి...

పెట్టాడని చెప్పారు. ఎన్టీఆర్ రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చి పేదల కడుపులు నింపాడని తెలిపారు. ఉన్న తెలంగాణను ఉడగొట్టింది కాంగ్రెస్ అని 1969 లో వందలాదిమందిని పొట్టన పెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ఇస్తామని 2004లో తమతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని మోసం చేసిందని వివరించారు. ఎన్నో పోరాటాలు చేసినా శిక్షలు అనుభవించాం. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో.. అని తెగిస్తేనే తెలంగాణ వచ్చిందని చెప్పారు. ఓటు అనేది రాష్ట్ర, నియోజవర్గ భవిష్యత్తు నిర్ణయించేదని జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలంటేే పార్టీకి అభ్యర్థి పోటీ చేస్తారని పోటీ చేసిన అభ్యర్థి ఎవరో ఆయన గుణ గుణాలు ఏమిటో దాని వెనుకాల ఉన్న పార్టీ ఏంటిదో దాని చరిత్ర ఏమిటో తెలుసుకొని ఆలోచించుకొని ఓటు వేయాలన్నారు. ఈ విషయంపై గ్రామాల్లో చర్చ జరగాలని ఎవరో చెప్పారని ఓటు వేయద్దని ఆలోచించి ఓటు వేసి మంచి నాయకులు ఎన్నుకోవాలని కోరారు. ఇప్పుడు పంటలన్నీ పచ్చగా సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీ కండ్ల ముందు ఉందని పుట్టిందని రాష్ట్ర సాధన కోసం పుట్టిందని చెప్పారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మంచినీళ్లు లేవు కరెంటు లేదన్నారు. రైతుల ఆకలి చావులు ఉండేవన్నారు. యావత్తు నల్గొండ జిల్లా ప్రజలంతా కడుపు కట్టుకొని కూలినాలిచేసుకున్నారు. కేసీఆర్ కన్నా దొడ్డుగా ఎత్తుగా ఉన్న వాళ్ళు చాలామంది ముఖ్యమంత్రి అయ్యారు. కష్ణా గోదావరి నదుల మధ్య ఉన్న నల్గొండ జిల్లాకు కానీసం మంచినీళ్లు ఇవ్వలేదు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క మెడికల్ కాలేజ్ రాలేదన్నారు. ఇవాళ మూడు కాలేజీలు వచ్చాయని తెలిపారు. 1400 కోట్లతో నల్గొండను అభివద్ధి చేశామన్నారు. ఐటి టవర్ కూడా ఏర్పాటు చేయడం వల్ల వందల మందికి ఉద్యోగం దొరుకుతుందన్నారు. నల్గొండ పట్టణాన్ని అభివద్ధి చేసే బాధ్యత ఇంకా తీరలేదని నా దత్తత ఇంకా అయిపోలేదని టీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివద్ధి చేసుకుందామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సంక్షేమం అభివద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, జెడ్పీ ఛైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థులు చిరుమర్ధి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, పూల రవీందర్, గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ లో జరుగుతున్న అరాచకాలకు నేటితో స్వస్తి పలకాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నకిరేకల్ లో జరుగుతున్న అరాచకాలకు నేటితో స్వస్తి పలకాలన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అహంకారంతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. గత రెండు నెలలుగా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారన్నారు తాను కేసీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో అభివృద్ధి కోసమే చేరానన్నారు. పార్టీలో చేరిన నాటి నుండి నేటి వరకు రూ .130 కోట్లతో నక్రేకల్ పట్టణాన్ని, రూ .50 కోట్లతో చిట్యాల మున్సిపాలిటీ కేంద్రాన్ని, రామన్నపేట నుండి కేతపల్లి వరకు కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేశానని పేర్కొన్నారు. ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు ధర్మం వైపు నిలబడాలని ఆకాంక్షించారు. ఈ సభలోరాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ప్రసన్న రాజ్, శ్రీనివాస్, జడ్పిటిసి మాల ధనలక్ష్మి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ..ఎర్ర జెండా ఎగరడం ఖాయం

మొదటిపేజీ తరువాయి...

నెలకొందని ఆరోపించారు. సేవా ముసుగులో రాజకీయం చేస్తూ పల్నాడు రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం మద్దతుతో పట్టణంలో రవీంద్ర నగర్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ఆ వార్డును ఇప్పటివరకు చూసిన దాఖలాలు లేవని కనీస సౌకర్యాలు తీర్చ లేదన్నారు. కౌన్సిలర్ ఎన్నికల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి ఆ వార్డు ప్రజలను మోసం చేశారని ఇప్పుడు సేవా ముసుగులో ఎమ్మెల్యే కావాలని చూస్తున్నాడని విమర్శించారు. వార్డు కౌన్సిలర్ కు న్యాయం చేయలేని వారు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని కనీసం సమస్యలను ప్రస్తావించేందుకు కూడా అవకాశం దొరకదని చెప్పారు అదే తనను గెలిపించినట్లైతే ముందు సీట్లో కూర్చుంటానని ప్రతిపక్ష నాయకుడి హెూదాలో ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఆ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు భవిష్యత్తులో పార్టీలు మారమని గ్యారెంటీ ఇవ్వగలరని ప్రశ్నించారు. అదే తనను గెలిపిస్తే పార్టీలు మారకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండగా పనిచేస్తానని నియోజవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా వ్యవహరిస్తానని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల నుండి రంగన్నకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రంగన్నకు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు అందరివాడిగా, అందరికీ అన్నగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసే రంగాలను గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆ పార్టీలను ఓడించి బుద్ధి చెప్తారని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు రంగన్నకు అన్ని వర్గాల ప్రజలు మరింత మద్దతు నిలవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి పరశు రాములు, పగిడోజు రామ్మూర్తి, దేశి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఒక్క ఛాన్స్ కాంగ్రెస్‌కు ఎందుకివ్వాలి

మొదటిపేజీ తరువాయి...

గుట్ట గురించి గొప్పగా చెప్పాడన్నారు.డిసెంబర్ 3 తర్వాత ఆలేరులోనే అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు.ఆలేరుకు రెవెన్యూ డివిజన్ తో పాటు రెండు కొత్త మండలాలు, ఇండస్ట్రియల్ పార్కు ,పూర్తితో పాటు ఆటో కార్మికుల కూడా న్యాయం చేస్తామని వారి పోట్ట కొట్టబోమని వారందరికీ కొండపైకి ఆటోలు వెళ్లే విధంగా కషి చేస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి కరెంట్ ఎక్కడుందని ప్రశ్నిస్తున్నారని వారికి సునీతమ్మ బస్సు పెడుతుందని ఆలేరు నియోజకవర్గంలోని ఏ ఊరికి పోయిన వైర్లు పట్టుకుంటే కరెంటు ఉందో లేదో తెలుస్తుందన్నారు.రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలంటున్నాడని 10 హెచ్‌పీ మోటార్లు పెడతా అంటున్నాడని, ఎద్దు వ్యవసాయం తెలియని వారికి ఓట్లు వేస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని దుయ్యబట్టారు. పాత రోజులు రావాలంటే కాంగ్రెస్‌కు, 24 గంటలు కరెంటు ఉండాలంటే కేసీఆర్ కు ఓటేయాలని కోరారు.ఉచిత కరెంటు పేటెంట్ మాదే అని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని వారు ఇచ్చింది ఉత్తుత్తి కరెంట్ మాత్రమే అని విమర్శించారు. భూమికి రెండు ఫీట్లు లేనోడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని రేవంత్ ఉద్దేశించి అన్నారు. రైతు రుణమాఫీ కాలేదని కూడా ప్రచారం చేస్తున్నారని ఇప్పటికే 19 వేల కోట్లకు 14 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఇంకో నాలుగు వేల కోట్లు ఎన్నికల అనంతరం జమ చేస్తామన్నారు.ప్రధానమంత్రి మోడీ ఆడబిడ్డలకు అన్యాయం చేశాడని 400 ఉన్న సిలిండర్‌ను 1200 చేశాడని మళ్లీ కేసీఆర్ 400 కే సిలిండర్ ఇస్తాడన్నారు. దీంతోపాటు రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం తెల్లకార్డ్ దారులకు బీమా తో పాటు అసైన్డ్ బూమి లబ్దిదారులకు పూర్తి పట్టా హక్కులు కల్పిస్తామన్నారు.ఢిల్లీ పెద్దలతో ఒరిగేదేంలేదని రాష్ట్ర పార్టీ అయినా బీఆర్ఎస్ నే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.2001 నుండి ఇప్పటివరకు బీఆర్ఎస్ లోనే కొనసాగుతూ ఈ ప్రాంత అభివద్ధి కషి చేస్తున్న గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో, పైళ్ల శేఖర్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆలేరు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి భుడిద బిక్షమయ్యగౌడ్ డీసీసీబీచైర్మెన్ మహెందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్ణ ప్రభాకర్ ,బీఆర్ఎస్ నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి, హరి శంకర్ గౌడ్, గడ్డమిది రవీందర్ మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా, వలిగొండ మండలంలో . ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చండూరు

మతోన్మాద బీజేపీని ఓడించాలని, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల



వెన్నంటి ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం గట్టుపల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం కర్నాటి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డిలో సీపీఐ(ఎం) ఆఫీస్‌కి వెళ్లి ఓట్లు వేయమని అడగడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం బిఆర్ ఎస్ తో జతకట్టామని అన్నారు. కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల హక్కుల కొరకు పోరాడింది కమ్యూనిస్టులేననివారు అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను బే శరత్ గా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కై త్రాగునీటికై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శికట్ట నరసింహ, గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, కర్నాటి సుధాకర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ గౌడ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కొత్తపల్లి నరసింహ, రాచమల్ల వెంకటరెడ్డి, కర్నాటి తుకారం, పసుపుల చెన్నయ్య, ఖమ్మం రాములు, ఖమ్మం రాములమ్మ, కర్నాటి జ్ఞానేశ్వరి, కర్నాటి ఉష తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దళిత ద్రోహి కేసీఆర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



తెలంగాణ రాష్ట్రానికి దళితుడ్ని ముఖ్యమంత్రిని చేస్తానని మాట తప్పి అన్ని విధాలుగా అవమానపరిచిన దళిత ద్రోహి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్తి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి దళితున్ని ముఖ్యమంత్రి చేయలేదని ఇండియా టుడే ఇంటర్వ్యూలో ప్రశ్నించగా అందుకు సరైన వ్యక్తులు లేరని జవాబు ఇచ్చి దళితులను అవమాన పరిచారన్నారు. ఉద్యోగాలు, ఉపాధికల్పన విషయంలో కూడా దళితులను అన్ని విధాలుగా మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి దళితులు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో తాను భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దళితులకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డిని పలువురు శాలువా, పూలమాలలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

23 నుంచి 25 వరకు..

పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 23, 24, 25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండవ విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజక వర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజక వర్గం సంబంధించి రాయగిరి లోని విద్యాజ్యోతి హైస్కూలులో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజక వర్గం సంబంధించి 1239 మందికి, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 1512 మంది పోలింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణా కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.



కేసీఆర్ మాటలు నమ్మితే మోసపోతాం

- తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ
- కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశమివ్వండి
- భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



కేసీఆర్ మాటలు నమ్మితే తెలంగాణ ప్రజలు మోసపోతారని రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వం నవంబర్ 30న జరిగే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజా పాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పురపాలక కేంద్రంలో 4,5 వార్డులు రేవనపల్లి విస్తృతంగా పర్యటిచారు. మహిళలు తిలకం దిద్ది పూలవర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి కాంగ్రెస్



కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళుతూ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ వస్తేనే తెలంగాణ ప్రజలు భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రజలంతా ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపిస్తే వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. 2018 లో ఓడిపోయిననిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తడక వెంకటేశం , మరి నరసింహారెడ్డి , సామ మధుసూదన్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, భారత లవ కుమార్ ,గునిగంటి రమేష, వెంకటేశం, కౌన్సిలర్లు మోటే రజిత రాజు, భోగా భానుమతి, విష్ణు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలు ఆరు కేసులు

- ప్రజల కోసం పనిచేసిన చరిత్ర కాంగ్రెస్‌కు లేదు
- దేశం ఆశ్చర్యపోయేలా సూర్యాపేటను అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



ప్రజల కోసం పనిచేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఏనాడూ లేదని,మూడు కొట్లాటలు..ఆరు కేసులని..గ్రామాలలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. మూడవసారి శాసనసభ ఎన్నికల బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు విరామం లేకుండా ఊరూరా.. వాడవాడలా కలియతిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకెళ్తున్నారు.సోమవారం సూర్యాపేట మండలపరిధిలోని కేసారం, కాసరాబాద, తాళ్ల ఖమ్మంపహాడ్, రూప్లతండా, జాటోత్ తండా, రామ్లతండా, ఇమాంపేట గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. తమ గ్రామంలోకి వచ్చిన అభిమాన నేతకు పొలిమేర నుండే ఎదురెళ్లి మరీ మంగళ హారతులు, పూలవర్షం కురిపించి ప్రజలు అపూర్వ స్వాగతంపలికారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నోసార్లు ఓటు వేసిన ప్రజలు ఎవరికి వేసిన ఓటుతో ఏమొచ్చిందో ఆలోచన చేయాలన్నారు. మనం వేసే ఓటే మన తలరాతను మారుస్తుందన్నారు.2009లో వేసిన ఓటు ఐదు గంటలు కూడా కరెంటు ఇవ్వలేదన్న మంత్రి, 2014లో కారు గుర్తుకు వేసిన ఓటు కడుపునిండా కరెంటును తీసుకువచ్చిందన్నారు. ఊర్లలో కొట్లాటలు.. సూర్యాపేటలో దందాలే కాంగ్రెస్ నైజమన్నారు. కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలు, ఆరు కేసులతో నాయకులకు పోలీస్‌స్టేషన్ పైరవీలు తప్పా, అభివృద్ధిపై సోయే ఉండేదికాదన్నారు..ఆరు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని, పదేళ్లలోనే చేసి చూపించానని అన్నారు. కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.దేశం ఆశ్చర్యపోయేలా సూర్యాపేటను అభివృద్ధి చేస్తానన్నారు..ఇదే ఉత్సాహాన్ని నెల 30వ వరకు వరకు కొనసాగించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే, ఓటు వేసిన వారంతా గర్వపడేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం,వైస్‌ఎంపీపీ రామస్వామి శ్రీనివాస్‌నాయుడు, ఆయా గ్రామ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా సాగుతున్న ప్రచారం

- కార్మిక,కర్షక,మహిళల నుండి అపూర్వ స్పందన
- సీపీఐ(ఎం)అభివృద్ధిని గుర్తు చేసుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ-మఠంపల్లి

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ అభ్యర్థి ముల్లు లక్ష్మీ ఎన్నికల ప్రచారం ఊరూరా సాగుతున్నది.ప్రచారానికి కార్మిక, కర్షక,మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది.ఈనెల 16 న ప్రారంభమైన ప్రచారయాత్ర సోమవారం మఠంపల్లి మండలంలో హను మంతలగూడెం, యాతవాకిళ్ల, భీల్యానాయక్ తండా,దోన బండతండా,అల్లిపురం, చౌటపల్లి, మఠంపల్లి, పెదవీడు, తదితర గ్రామాల్లో కొనసాగింది.ఈ సందర్భంగా అభ్యర్థి, పలువురు నాయకులు మాట్లాడుతూ గిరిజన తండాల్లో గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ,జూలకంటి రంగారెడ్డిలు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తున్నారు. ఈసందర్భంగా అక్కడి ప్రజలనుండి విశేష స్పందన కనిపించింది. నాలుగు పర్యాయాలు మిర్యాలగూడ ఎమ్మెల్యేలుగా పార్టీ గెలిచిందన్నారు. ఆకాలంలో గ్రామాల్లో, తండాల్లో విద్యుత్ సౌకర్యం, రహదారులు, వాగులపై వంతెనలు నేటికీ కనిపిస్తున్నాయన్నారు. మండలంలో వందలాది ఇండ్ల నిర్మాణం జరిగిందన్నారు. రంగన్న హయాంలో గుర్రంబోడు లిఫ్ట్ నిర్మాణం,మఠంపల్లి నుండి దామరచర్ల రహదారి ఏర్పాటైందన్నారు.సీపీఐ(ఎం)ను గెలిపిస్తే యాతవాకిళ్ల వేములూరు వాగుకు సరాసరి పీడర్ ఛానల్ ఏర్పాటు, పరిశ్రమల అధికంగా ఉన్నాయి ఈ ప్రాంతంలో ఐటీఐ కాలేజీ,పత్తి,మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయిస్తానని, గ్రామాల్లో తండాలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈప్రచారంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోటా రమేశ్, ఐద్వా రాష్ట్ర నాయకురాలు నర్మద,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, చెరుకుఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,పల్లె వెంకట్‌రెడ్డి,మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, జిల్లా



కమిటీ సభ్యులు కొప్పుల రజిత, వేల్పుల వెంకన్న,పార్టీ సీనియర్ నాయకులు శాఘంరెడ్డి జగన్మోహన్ రెడ్డి,సయ్యద్ రన్మియా, శంబయ్య,కోటయ్య,పి రాము,కే వెంకట్‌రెడ్డి, భద్రారెడ్డి, సైదిరెడ్డి, సైదా హుస్సేన్,ప్రజానాట్యమండలి కళాకారులు సురేష్,నాగసైదులు, మట్టయ్య పాల్గొన్నారు.

కనీవిని ఎరుగని రీతిలో మునుగోడు అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చండూర్



తన హయాంలోనే మునుగోడు నియోజకవర్గం కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చెందిందని తన సేవలు మునుగోడుకు మరొక్కసారి అవసరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చండూరు మండలంలోని గుండ్రంపల్లి, నెర్మట గ్రామం నుండి పలువురు నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉన్నాయన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధిస్తారని మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగిరే వరకు తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పుట్టిన వాడు ప్రాంత ప్రజల పట్ల ప్రాంత పరిస్థితుల పట్ల అన్ని రకాల అవగాహన ఉన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా కొనసాగితేనే మునుగోడు మరింత ప్రగతి పథంలోకి ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్మట గ్రామ అధ్యక్షుడు నారపాక శంకర్,బి ఆర్ స్ సీరియల్ నాయకులు నెర్మట గ్రామ సర్పంచ్ నందికొండం నర్సింహారెడి, బర్మల శ్రీనివాస్ బొడ్డుపెల్లి రాములు పాల్గొన్నారు.

వెలిమినేడులో వీరేశం తనయుడి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. తన తండ్రి వేముల వీరేశంకు గ్రామస్తులందరూ అండగా నిలిచి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎంజీయూలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఐ సి టి అండ్ ఐ యు టి జట్ల ఎంపికలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కళాశాలల విద్యార్థులు పోటీపడ్డారు సోమవారం జరిగిన యోగ , టేబుల్ టెన్నిస్ ,వాలీబాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి విశేష స్పందన లభించింది . ఎంజియూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోటీలలో విద్యార్థులు హెూరా హెూరీగా కలపడ్డారు పోటీలను ఎంజియూ ఉప కులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి ఓ ఎస్ డి టు విసి ప్రొఫెసర్ అల్వాల రవి స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి తో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ చూపిన ఐ యూ టి ఎంపికైన క్రీడాకారులు అభినందనలు తెలిపారు. స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను వర్సిటీ ఐయుటి జట్టుకు ఎంపిక చేయునట్లు తెలిపారు. మహిళా ఫుట్ బాల్ విభాగంలో టి టి డబ్ల్యూ ఆర్ డి సి దేవరకొండ ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి భువనగిరి ద్వితీయ స్థానము నిలిచాయి. . ఈ కార్యక్రమంలో ఎంజియూ పీడీలు డాక్టర్ మురళి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ చెయ్యి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, పంగ మల్లయ్య, ఆదిరాల రాము, బచన బోయిన యాదయ్య శ్రీను, గిరి రామలింగం, బొడ్డుపల్లి మల్లయ్య, రామకృష్ణ, యాదయ్య, వెంకటయ్య అంజయ్య, జంగయ్య, గోవర్ధన్ పెద్దిరాజు పాల్గొన్నారు.

బాలు నాయక్‌కు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-చింతపల్లి



మండల పరిధిలోని కురంపల్లిలో సోమవారం ప్రచారంలో భాగంగా దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌కు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు పార్టీ ఆదేశాల మేరకు మద్దతు తెలిపారు. దేవరకొండలో మిత్రపక్షాల అభ్యర్థి అయిన నేనావతు బాలునాయక్‌ను గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ ఎమ్మెల్యే బుజ్జి ని యాదగిరిరావు, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పడకంటి మదారు, రూప్ సింగ్, కిషన్ నాయక్, గోరటి సాలయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్, గోవిందు, నెలకంటి కృష్ణయ్య, నాదిరి మల్లేష్, సీపీఐ(ఎం) కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు బీఆర్ బాలకృష్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకులు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి బీఆర్ బాలకృష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్పి, జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల వ్యయ నమోదు బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎల్డియం, ఎక్సైజ్, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ పరిశీలన, నమోదు ముఖ్యమైన అంశమని, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సర్వె లెన్స్ టీమ్ లు ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్టి, పోలీస్ బృందాలు అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించి, బ్యాంకుల ద్వారా అనుమానిత లావాదేవీ లపై ఎన్నికల వ్యయ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని విధిగా నమోదు చేయాలన్నారు. సంబంధిత రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలను అయినా అడ్డుకొని తీరాలన్నారు. సాధారణ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వ్యయ పరిశీలనకు పని చేస్తున్న ఆయా శాఖలు వారీగా ఎన్నికలలో పనితీరు తెలుసుకున్నారు.

నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకున్నాం: కలెక్టర్ ఆర్వీ కర్ణన్

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛగా నిర్వహించేలా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు వచ్చిన తర్వాత పెద్ద మొత్తం లో నగదు బంగారం, వెండి, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. అంతేగాక అక్రమ మద్యం సరఫరా కు సంబందించి 1710 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా పోలీస్, ఎఫ్ఎస్‌టి బృందాలు పట్టుకున్న నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులకు సంబందించి ఇప్పటి వరకు 244 కేసులకు సంబంధించి అప్పీళ్లను పరిశీలన చేసి క్లియర్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో సివిజిల్ ద్వారా 419 ఎన్నికల ఉల్లంఘన పిర్యాదులు రాగా 320 పిర్యాదులు పరిశీలించి 100 నిమిషాలలో పరిష్కారం చేసినట్లు తెలిపారు. 99 పిర్యాదులు పరిశీలించి అర్. ఓ.లు, ఏ.అర్. ఓ.లు డ్రాప్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో భాగంగా వివిస్టి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎంసిసి, వివిస్టి, ఏటి, ఎంసి ఎంసి, సోషల్ మీడియా, తదితర కమిటీలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, డిఎం.నిప్మే సంతోష్ కుమార్ లు, జిల్లా ఎస్పీ అపూర్వరావు పాల్గొన్నారు.

'ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా'

నవతెలంగాణ-చింతపల్లి



ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కురంపల్లి, సాయిరెడ్డిగూడెం, ఎం మల్లేపల్లి, పీకే మల్లేపల్లి, కిష్టాంపల్లి, నరసింహపురం, వర్కాల, చింతపల్లి, తదితర గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని జరిగిందంటే కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే అన్ని మండలాల్లో ప్రతి ఒక్క గ్రామంలో అభివృద్ధి చేసి నిరూపించుకుంటానని వారన్నారు. గతంలో పలుమార్లు గెలిపించిన దేవరకొండ ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని నక్కలగంటి ప్రాజెక్టు పూర్తి కాలేదని కాంగ్రెస్ హయాములోనే బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. వారి వెంటమాజీ ఎమ్మెల్యేబుజ్జి నీ యాదగిరి రావు, టిడిపి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కృష్ణయ్య, సిపిఐ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

కాంగ్రెస్‌కు టీడీపీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతిస్తున్నామని నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముప్వ అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశము నాగార్జునసాగర్‌లో నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్వ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డికి నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మద్దతు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరు నరసింహారెడ్డి, సైదయ్య, మంద తిరుపతయ్య, సబ్బు బలరాం రెడ్డి, షేక్ జమీల్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మురుగోటి వెంకన్న, కార్యనిర్వాహక కార్యదర్శి బండారు నారాయణ, అధ్యక్షులు శాఖమూరి నాగవర్ధన్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు దాసరి సైదులు యాదవ్, నర్రా పాపయ్య, కూరాకుల శ్రీనివాస్ యాదవ్,హిల్ కాలనీ అధ్యక్షులు కార్య శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్య రావు, తెలుగు యువత కార్యదర్శి మగదాల శంకర్ గౌడ్, బాల సైదా,సభావత్ తులసీరామ్, దుబ్బా రాంబాబు, ఖమ్మంపాటి వెంకటయ్య, సీనియర్ నాయకులు కర్నే రమణారెడ్డి, హాలియా పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రామస్వామి, రవి పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్‌కు భారీ షాక్



నవతెలంగాణ-నాంపల్లి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నాంపల్లి మండలంలోని గట్లమల్లేపల్లి, మహమ్మదాపురం, చిట్టెంపహడ్, రేఖ్యా తండా, నామనాయక్ తండ, వడ్డేపల్లి, చల్లవాని కుంట, పెద్దాపురం, దామెర, నాంపల్లి గ్రామాల నుంచి సుమారు 300 మందికిపైగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు నాంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి సంజీవతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి చండూరు మండలం ఇడికూడా గ్రామంలో బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి నివాసానికి చేరుకొని ఆమె సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి వారిని సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. అలాగే నాంపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఎదుళ్ళ పృథ్వీరాజ్ పాల్వాయి స్రవంతి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, గట్ల మల్లేపల్లి సర్పంచ్ నాగులవంచ శ్రీలత, నాంపల్లి మాజీ ఎంపీటీసీ కోరె ప్రమీల మురళి, అలుగువెల్లి జైపాల్ రెడ్డి, కోరే కిషన్, బెల్లి సత్తయ్య, రాజశేఖర్ రెడ్డి, గౌరు కిరణ్, గంజి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో మల్లులక్ష్మిని గెలిపిం చాలని కోరుతూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహి ంచారు.హమాలీలతో గతంలో వామపక్ష శాసన సభ్యులు ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరిగిం



దన్నారు.స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న మల్లు లక్ష్మీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, సీపీఐ(ఎం) నాయకులు, అన్నపునేని మాధవరావు, కాలవ వెంకటేశ్వర్లు, రాజు, నాగేశ్వర రావు, వెంకన్న, సైదులు, తిరుపయ్య, గోపయ్య, ఆంజనేయులు, వీరయ్య, ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేసి అభివృద్ధి చేసుకుందాం

- ఎన్నికల ప్రచారంలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ పాలనలో ఆగమైన తెలంగాణను కాంగ్రెస్‌కు ఓటేసి అభివృద్ధి చేసుకుందామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.మండలపరిధిలోని దుబ్బతండా, మేగ్యాతండా, ధర్మపురం, భాగ్యతండా, రంగయ్యగూడెం, మోర్సకుంట, నూర్జహాన్‌పేట, గూడెపుకుంట, జల్మాల్ కుంట, న్యూ బంజారాహిల్స్, చిన్నగారకుంట, చెట్లముకుందాపురం, చీదేళ్ళ, గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పద్మశంకర్‌ను,



నారాయణగూడెం వార్డు సభ్యులు నకిరేకంటి శోభ, ధర్మపురం వార్డు సభ్యుడు పిట్ట రామకృష్ణ, ఓయూ జేఏసీ నాయకులు శ్రీనునాయక్, కార్యకర్తలు గుండు పేద వెంకన్న, చెవగాని సతీష్, బోల్లికొండ రాంబాబు, గుండు సౌమ్య, మరికొంతమంది వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలకు పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ హయాంలో కట్టించి అరవై ఏళ్లయినా నేటికీ గట్టిగా ఉన్న నాగార్జునసాగర్ కావాలో, బీఆర్ఎస్ కట్టించి కుంగిపోయిన కాళేశ్వరం కావాలో తేల్చుకోవాలన్నారు.ధర్మపురం గ్రామం నుండి రంగయ్యగూడెం వరకు రోడ్డు నిర్మిస్తానని, గెలిచిన తర్వాత వచ్చి రంగయ్యగూడెం గ్రామస్తులతో సహపంక్తి భోజనం చేస్తామన్నారు.జల్మాల్‌కుంట గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటక ఎమ్మెల్యే నవలకుండ్ కొనారెడ్డి, వైఎస్ఆర్‌టీపీ అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతిపిచ్చయ్య, మాజీ జెడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు, నాయకులు కోణం వెంకన్న, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, ఆర్తి కేశయ్య దాచేపల్లి భరత్, గ్రామశాఖ అధ్యక్షులు గుండు వెంకన్న, ధారావత్ భద్రు, సాదే శంకర్, చింత వెంకటేశ్వర్లు, తోగరు వెంకటేశ్వర్లు, తొగరు లింగయ్య, భూక్యా జామా, శివనాయక్, మధు, సైదా, పిన్నని సందీప్, పెదపోలు సునీల్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

సూర్యాపేటలో మంగళవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ కోరారు.సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డికి 10 వేల మెజార్టీ వస్తుందన్నారు.జగదీశ్‌రెడ్డి నియోజకవర్గంలో రూ.వేల కోట్లు ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తంగెళ్ల వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమయ్య, బ్రహ్మం,భిక్షంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహసుదర్శన రుద్ర చండీయాగంలో.. గాదరి కిషోర్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

తన విజయాన్ని ఆకాంక్షిస్తూ కుటుంబ సమేతంగా మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బి ఆర్ఎ ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ నరసింహ సుదర్శన రుద్ర చండీయాగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జడ్పీ చైర్ పర్సన్ గుజదీపిక యుగంధర్ రావు ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ బైరబోయిన సునీత రామ లింగయ్య వివిధ మండలాలకు చెందిన పార్టీ మండల అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రచారహోరు, ఎనిమిది రోజులపాటు జిల్లాలో సందడే సందడి

- ప్రజల్లోకి అన్ని పార్టీల అభ్యర్థులు బరిలో తిరిగే వారే
- నేడు జిల్లాకు కేసీఆర్
- కొత్తగా బరిలో బీఎస్పీ
- పర్యటనల బిజీలో పలు పార్టీలు
- 22న పేటకు రానున్న మాయావతి,
- విజయశాంతి, పవన్ కల్యాణ్‌ల రోడ్‌షోలు
- 28న కోదాడ,హుజూర్‌నగర్‌రోడ్‌షోలకు బృందాకరత్ రాక
- రాహుల్‌గాంధీ,ప్రియాంక సభకు కాంగ్రెస్ ఏర్పాట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల్లో తదుపరి ఘట్టానికి తెర లేచింది. నామినేషన్లతో పాటు ఉపసంహరణల ఘట్టం కూడా ముగిసిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రచారంతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల సభలు, ప్రసంగాలతో జిల్లాలో ఎనిమిది రోజుల పాటు ఎన్నికల సందడి నెలకొననున్నది.పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.జిల్లాలో బీఆర్ఎస్,కాంగ్రెస్, సీపీఐ(ఎం),బీఎస్పీ,బీజేపీల పక్షాన ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో జిల్లా పర్యటనకు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద ఈ నెల 28వ తేదీ వరకు జిల్లా ప్రచారంలో మునిగిపోనుంది.కాగా నేడు జిల్లా కేంద్రంలో జరిగే సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. అభ్యర్థి జగదీశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక కొత్త మార్కెట్ యార్డు వద్ద గల బహిరంగ ప్రదేశంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు కేసీఆర్ సభ జరగనున్నది. కేసీఆర్ సభతో ఆ పార్టీలో మరింత ఊపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇక కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశంలు దామన్నకు మద్దతుగా పట్టణంలో నిర్వహించిన రోడ్ షో విజయవంతం కావడంతో కార్యకర్తలు ఉత్సాహంగా వున్నారు. ఈ క్రమంలో రాహుల్‌గాంధీ,ప్రియాంక గాంధీలతో జిల్లాలో సభల ఏర్పాట్లకు ఉత్తంకుమార్‌రెడ్డి,దామోదర్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా సూర్యాపేటలో మాత్రం 25 లేక 26 న ప్రియాంకగాంధీతో సభ ఏర్పాటుకు దామన్న కృషి చేస్తున్నట్టు సమాచారం. ఇదిగాక విజయశాంతి తో జిల్లా కేంద్రంలో రోడ్‌షో ఏర్పాటు చేయనున్నారు.ఇక సీపీఐ(ఎం) కోదాడ అభ్యర్థి మట్టిపెల్లి సైదులు,హుజూర్‌నగర్ అభ్యర్థిని మల్లులక్ష్మీ ల విజయం కోసం ఈ నెల 28 న బృందాకరత్ రోడ్ షోలో పాల్గొన్ననున్నారు.

ఈసారి ఎన్నికల బరిలో దిగిన భహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ 22 వ తేదీన స్థానిక గాంధీనగర్‌లో సభను ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొననున్నారు. జిల్లాకేంద్రంలో ప్రధాని మోడీ సభ ఏర్పాటు కోసం బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరావు ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా పవన్ కల్యాణ్‌ను పిలిపించి పట్టణంలో రోడ్ షో కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.ఈ రకంగా జిల్లాలోని అన్ని పార్టీలు కూడా ప్రచార హోరులో మునిగిపోతున్నాయి.ఇందుకుగాను అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో పరిశీలిస్తే గతంలో పోటీ చేసిన వారే రంగంలో ఉన్నారు. ప్రధానంగా ఈ సారి బహుజన సమాజ్ పార్టీ నుండి కొత్తగా వట్టెజానయ్యయాదవ్ బరిలో వున్నారు.బీఆర్ఎస్ అభ్యర్థిగా గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మరోమారు తన అదృష్టాన్ని పరీక్ష పరీక్షించుకోబోతున్నారు. ప్రధానంగా తన 9 సంవత్సరాల పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల వద్ద ఏకరువు పెడుతున్నారు.దాదాపుగా 7500 కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలో పనులు చేపట్టానని తనకు మరోమారు అవకాశం ఇస్తే నియోజక వర్గాన్ని అద్భుతమైన నగరం గా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేక ఓటు తో పాటు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో ఉన్న అంతర్గత కలహాలు తన విజయానికి బాటలు వేస్తాయని భావిస్తున్నారు. ప్రధానంగా టీజేఎస్,సీపీఐ,వైసీపీలతో పెట్టుకున్న పొత్తు కలిసొస్తుందన్న ఆశతో ఉన్నారు.అదేవిధంగా రెబెల్స్ బెడద కూడా లేకుండా ఉండడంతో తన గెలుపు ఖాయమనే ధీమాలో ఉన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు మాత్రం కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో అభివృద్ధి పనులు జరిగాయని అదంతా కూడా మోడీ ఘనతగా వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రధానంగా ఈ పార్టీకి గ్రామస్థాయిలో, బూత్ స్థాయిలో



కొంతమేరకు పార్టీ లోపం కనిపిస్తుంది. దీనిని అధిగమించేందుకు సంకినేని శ్రమిస్తున్నారు. ఇదే క్రమంలో బహుజన సమాజ్ పార్టీ నుండి అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు.పలు ప్రజా సంఘాల అండ తనకు లభిస్తుందనే ధైర్యంతో ముందడుగు వేస్తున్నారు. ఇది గాక బీసీ సామాజికవర్గం తన వైపే ఉంటుందనే ధీమాతో ప్రజల వద్దకు వెళ్తున్నారు.గత ఎన్నికల్లో పోటీ చేసిన అగ్ర వర్ణాల అభ్యర్థులే ఈసారి కూడా బరిలో ఉన్నారని, వారిని కాదని తనకు ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నుండి జానయ్య బరిలో ఉండటంతో చతుర్ముఖ పోటీ గా ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ ప్రధాన పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రచార కార్యక్రమాలను, సభలను ముమ్మరం చేస్తూ ప్రజలను ఆకర్షించే యత్నాలు చేస్తున్నాయి. మరి ఈ ఆకర్షణలో ఏ పార్టీ ముందంజలో పయనిస్తుందో వేచి చూడాలి.



అధికారుల నిర్లక్ష్యంతో మునిగిపోయిన పంట పొలాలు

నవతెలంగాణ-చిలుకూరు

అధికారుల నిర్లక్ష్యంతో చేతికొచ్చిన పంట పొలాలు మునిగిపోయాయని సోమవారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకెళ్తే.. నాగార్జునసాగర్ ఎడమ కాలుకు నీటిని విడుదల చేయడంతో కాలవలో వచ్చే నీళ్ల తాకిడికి ఏర్పాటుచేసిన ఎస్కేప్‌కు ఉన్న షెట్టర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో ఒకేసారి వచ్చిన వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి.దీంతో 100 ఎకరాల్లో పొలాలునీటమునిగాయి.ఈ సంఘటన పోలేనిగూడెం వద్ద నాగార్జునసాగర్ ప్రధాన కాల్వ 113.14 వ కిలో మీటర్ వద్ద జరిగింది.అధికారుల నిర్లక్ష్యం వల్లే పంట ఆగమైందని రైతులు ఆరోపిస్తున్నారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కోదాడ అసెంబ్లీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతికందిన పంట పొలాలు నీటి మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. రైతులకు పంట రుణాలు రుణమాఫీ చేయకపోగా.. .కొత్త రుణాలు ఇవ్వక అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి చేతికి వచ్చిన పంట పొలాలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సూచించారు.

నాపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

- బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-కోదాడరూరల్

నాపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ ఆరోపించారు.సోమవారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో గటికల్ గ్రామంలో ప్రచారానికి వెళ్లిన బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య, బీఎస్పీ కార్యకర్తలపై



అధికార పార్టీ నాయకులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. బీఎస్పీ పార్టీకి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు తెగబడుతున్నారని, విషసంస్కృతిని ప్రేరేపిస్తున్న పార్టీని ప్రజలు బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.బీఎస్పీ పార్టీ మంచిదే ఆ అభ్యర్థి శ్రీను మంచివాడే కానీ ఇక్కడ కోదాడలో పార్టీ గెలవదని.. ఓటు వేసిన ఉపయోగం ఉండదని చెబుతూ ఓట్లు భిక్షం అడుక్కుంటున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి చెడపంగు రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు కాంపాటి శ్రావణ్ ,జనరల్ సెక్రెటరీ ఎరసాని కృష్ణ ,కోదాడ మండల అధ్యక్షులు ఎల్లారావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన పేట విద్యార్థిని

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు జిల్లాకేంద్రానికి చెందిన కుడకుడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పల్లవి ఎంపికైంది.ఉమ్మడి నల్లగొండ జిల్లా టోర్నమెంట్ ఈ నెల 18న సూర్యాపేటలో జరిగింది.మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ బౌలర్‌గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంది.అండర్-17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ జట్టులో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వ్యాయామ ఉపాధ్యాయురాలు తస్నీరు ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు రమణ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆకాంక్షించి అభినందించారు.

నాలుగో వార్డులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు సోమవారం చిట్యాల పట్టణంలోని జమ్మి నగర్, రావులగూడెం, రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి వేముల వీరేశం చెయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దులపురి కృష్ణ, యువజన నాయకులు జిట్టా బిక్షం, మాజీ వార్డు సభ్యులు జంపాల లక్ష్మి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్కే ఫరీద్, రావుల మల్లారెడ్డి రావుల భాస్కర్ రెడ్డి, రావుల రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, రమేష్, ప్రభాస్, వంశీ కర్రె మల్లయ్య, బెల్లం ఇస్తారి తో పాటు నకిరేకల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అందరి బాగు కోసం నిరంతరం తపించే సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు భావండ్ల పాండు కోరారు. సోమవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ గణేష్ నగర్ హనుమాన్ పేట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి జూలకంటి రంగారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరం నాయక్, మూడవత్ సాంబ నాయక్, నిరంజన్, పాషా,మల్సూర్, వెంకటేశ్వర్లు, మూడవత్ రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు చిట్యాల పట్టణ కేంద్రం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. సభకు వెళ్లిన వారిలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్ దాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, సిలివేరు మౌనిక శేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్ ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్, హిల్ కాలనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లి ప్రతిఒక్కరికి తెలియపర్చి బీఆర్ఎస్‌ను ఓడగొట్టడమే తమ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జయవీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, జంగయ్య, సుమన్, వేణు, ఉంగరాల శ్రీను, రంగారెడ్డి, చిన్ని, బాలాజీ, సురేష్, వల్లభ రెడ్డి మరియు కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన జడ్జికి స్వాగతం పలికిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నూతన కుటుంబ కోర్టుకు జిల్లా జడ్జిగా సోమవారం జిల్లాకు వచ్చిన న్యాయమూర్తి డి దుర్గా ప్రసాద్‌కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నాగిళ్ల సంతోష మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి



నాగిళ్ల సంతోష మృతి బాధాకరమని కేతావత్ భీల్యా నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన నాగిళ్ళ సంతోష చనిపోయిన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కేతావత్ భీల్యా నాయక్ సోమవారం వారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని వెంట స్థానిక సర్పంచ్ దండెకార్ లలితబాయిమోహన్, దండెటికార్ ప్రసాద్,ఎర్పుల శ్రీను,పడకంటి జంగయ్య,మాజీ ఉప సర్పంచ్ బాలయ్య,వాంకుడోత్ చందర్,వార్డు సభ్యులు బార్గవ్, నిమ్మ చంద్రయ్య, నిమ్మ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎర్రజెండా మెడలో వేసుకొని ఎలా తిరుగుతున్నావ్'

నవతెలంగాణ-మునుగోడు

కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అన్నారు. సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిద్ధంగా ఉన్నారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటికై త్రాగునీటికై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సీనియర్ కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

బ్యాలెట్ యూనిట్ల మొదటి స్థాయి తనిఖీలు పూర్తి

- మునుగోడుకు 770 అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాలో శాసన సభ సాధారణ ఎన్నికలలో భాగంగా మునుగోడు నియోజకవర్గానికి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్ల మొదటి స్థాయి తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి.కర్ణన్, సాధారణ ఎన్నికల పరిశీలకులు అవినాష్ చంపావత్,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో కలెక్టర్ కార్యాలయ ఈవియం గోదాంలో నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాములో ఈసీఐఎల్ నుండి వచ్చిన ఇంజనీర్ల బృందం బ్యాలెట్ యూనిట్ల మొదటి స్థాయి తనిఖీ నిర్వహించారు.600 బ్యాలెట్ యూనిట్ ఈసిఐ ఎల్ ఇంజనీర్ లు ఎఫ్ఎల్సి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మునుగోడు లో 39 మంది అత్యధికంగా అభ్యర్థులు పోటీ చేస్తున్నందున ఇప్పటికే ఒక బ్యాలెట్ యూనిట్ కేటాయించినట్లు, అదనంగా పోలింగ్ కేంద్రం కు రెండు బ్యాలెట్ యూనిట్ లు కేటాయింపు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో ర్యాండ మైజేషన్ ద్వారా నియోజకవర్గానికి 770 అదనపు బ్యాలెట్ యూనిట్ లు కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. మొదట విడతగా నిర్వహించిన ర్యాండమైజేషన్ ద్వారా 383 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు నర్సిరెడ్డి (సీపీఐ(ఎం)) లింగస్వామి (బిజెపి) పిచ్చయ్య (బిఆర్ఎస్), ఒంటెపాక యాదయ్య (బీఎస్పీ), నల్లగొండ అశోక్ (కాంగ్రెస్), కలెక్టరేట్ ఏవో మోతిలాల్, డిటి విజయ్, సూపర్ఇంటెండెంట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీసీఎస్ఓ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వానాకాలం 2023-24 సీజన్ కు సంబందించి నల్లగొండ మండలంలోని దండంపల్లి ఎఫ్‌పిఓ సెంటర్లను జిల్లా పౌరసరఫలాధికారి వి. వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వరి కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 35195 రైతుల వద్ద నుంచి 237337 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు.373 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా వరి ధాన్యం కొనుగోలు చేయడంలో, రైతులకి డబ్బులు చెల్లించడంలో ముందంజలో ఉందని తెలిపారు. కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంట డిఎం. నాగేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ బృందం ఉన్నారు.

'సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్'

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డి అన్నారు. ఆయన చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సోమవారం చాకలిసేరిపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు 10 కుటుంబాలు కంకణాల వెంక రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని రవీంద్ర కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరినవారిలో మామిడి మల్లేష్, సిద్దగొని సైదులు, పఠాన్మద్ ఖాన్ ఉన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మాచర్ల శ్రీశైలం, ఆకుల శ్రీను, ఉడుతల శ్రీను, కేశగోని రవి, సైదులు, మల్లేష్ ఉన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ఇండ్లకోటయ్య గూడెం పంచాయతీ పరిధిలోని కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కార్తీక మాసంలో ప్రారంభమయ్యే ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగలు ఉన్నాయి. ఈనెల 19న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 21న ముగియనున్నాయి. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలు రెండవ రోజు పాతకాలర్చన బలిహరణ నైవేద్యం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో పాటు దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెవిటి ఆంజనేయులు దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నవీన్ కుమార్ సిబ్బంది విటలేశ్వర్ శ్రీనివాస్ యాదయ్య కోటయ్య పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టి తృటిలో పెను ప్రమాదం తప్పిన ఘటన సోమవారం మండలంలోని ఆలగపడ వద్ద చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వకు వెళ్తుండగా అలగడపవద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ ఆర్టీసీ బస్సు ముందు భాగంలో ఢీకొట్టింది. దీంతో ఆ బస్సులో ఎక్కువ ప్రయాణీకులు లేకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఈ విషయంపై ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్‌కు సమాధానం అందించారు. దీంతో డీఎం అదేశాల మేరకు బస్సు డ్రైవర్ పాండు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని జప్తి వీరప్పగూడెం గ్రామానికి చెందిన నలుగురు వార్డు మెంబర్లు, బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ(ఎం) పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు సోమవారం సీపీఎం పార్టీ మండల నాయకుడు పేలపోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి బీఎల్అర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ది బీఎల్ఆర్ గెలుపు కోసం కృ షి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్‌నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదల పక్షాన పోరాడేది ఎంసీపీఐ మాత్రమే

నవతెలంగాణ-నిడమనూరు

నిరుపేదల పక్షాన పోరాటం చేసేది ఏంసీపీఐ అని బీఎల్ఎఫ్ బలపరిచిన అభ్యర్థి ఎంసిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగంటి కాశయ్య అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మడం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టి పరిపాలిస్తున్నాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు రైతుబంధు రైతు బీమా పంటల బీమా కనీస మద్దతు ధర అమలు చేయలేదని విద్య ఉద్యోగ వైద్య రంగాలను నిర్వీర్యం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ రాష్ట నాయకులు మట్టయ్య వెంకన్న సైదమ్మ శ్రీకాంత్ అప్పయ్య భరత్ సందీప్ తదితులున్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-చింతపల్లి



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు యువకులు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరుతున్నారని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం లో ని కుర్మేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ లో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన వెంట కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మరియు అండేకార్ అశోక్,మాజీ ఎంపిటిసి సోమప్ప, నాదిరి శ్రీశైలం, కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దిరాజు, మల్లాచారి, శివరాజ్ గౌడ్, శ్రీశైలం ఉన్నారు.

మట్టిపల్లి సైదులును గెలిపించండి

నవతెలంగాణ-కోదాడరూరల్

నవంబర్ 30న జరుగు శాసనసభ ఎన్నికలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్య నారాయణ అన్నారు. సోమవారం అనంతగిరి మండలకేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మండలం లోని అమీనాబాద్ గ్రామంలో సీపీఐ(ఎం) జాతాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజలతో ఎన్నుకోబడ్డ నాయకులను అసెంబ్లీకి పంపాలన్నారు.జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాదే కోటేశ్వరావు,గోపతి భిక్షమయ్య, గోపతి గోపయ్య, కళావతి, కొండమడుగుల, చిన్నవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ఆకర్షించే బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఆకర్షించే బీఆర్‌ఎస్‌లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుతున్నారని పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న అన్నారు. సోమవారం మండలపరిధిలోని మిర్యాలలో నూతనంగా ఆ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు.మూడవసారి తుంగతుర్తిలో గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ జక్కి పరమేష్,గ్రామ ఉపసర్పంచ్ మన్నెం రమేష్, కనకట్టి పళ్ళ వెంకన్న పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు.గట్టికల్ గ్రామానికి చెందిన తిరుమల్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో దాడి చేస్తే ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం దారుణమన్నారు.దామోదర్‌రెడ్డి 45 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా ఉన్నారని ఆయనపై అభాండాలు, అభూత కల్పనలు చేసినంత మాత్రాన ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.వట్టె జానయ్య యాదవ్‌పై వచ్చిన ఆరోపణలకు మంత్రి కారకుడు కాదా! అని వారు ప్రశ్నించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గోపగాని గిరి , కుందమల్ల శేఖర్, పోలగాని బాలుగౌడ్, ఎస్సీ సెల్ టౌన్ ఇన్‌చార్జి డీఆర్, రెబల్ శ్రీను, జితేందర్ ,సాయి నేత, ఖమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి... గాదరిని గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం కన్నారెడ్డికుంటతండా గ్రామ బీఆర్‌ఎస్ సర్పంచ్ లకావత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగ బీఆర్‌ఎస్ మ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.సోమవారం ఆయన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి వార్డులలో ఇంటింటి ప్రచారం చేస్తూ పదేళ్లలో గాదరి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, యూత్ అధ్యక్షులు సోమన్న, చైర్మెన్ అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులు సంతోష్, వార్డు మెంబర్లు రవి, మంగమ్మ, శంకర్, నాయకులు బావ్ సింగ్, బద్దు, సాయి, వెంకన్న, తుల్జా, హీరు, భాను, కిషన్, హీరా, కమలమ్మ, శిల్ప, లింగమ్మ, భద్రమ్మ, లింగయ్య, హరిసింగ్, నగేష్ తదితర బిఆరెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నేరేడుచర్ల మండలం మేడారం చెందిన సంధ్యా సత్యవతి, నాయకులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు.ఆ విషయం ఆయా గ్రామాల్లో ప్రజలకు కూడా తెలుసన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



గంజిపడి గాయపడిన బాలుడు

- వైద్య ఖర్చులకు దాతల సహాయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-కోదాడ రూరల్

అన్నం వండుతున్న కట్టెల పొయ్యి వద్దకు ఆడుకుంటానికి వెళ్లిన బాలుడు మీద ఉడుకుతున్న అన్నం గజ్జి పడడంతో ఒళ్ళు తీవ్రంగా కాలింది. అనంతగిరి మండలం మొగలాయి కోట . గ్రామానికి చెందిన ఓర్సు బాలకృష్ణ సరోజ దంపతుల కుమారుడు హేమంత్(03) రెండు రోజుల కింద ఉదయం సమయంలో తల్లిదండ్రులు పనికి వెళ్లేందుకు కట్టెల పొయ్యి మీద అన్నం వండుతున్నారు. ఈ క్రమంలో తల్లి బయట ఏదో పని చేస్తుండగా తండ్రి పని మీద బయటకు వెళ్లారు. అప్పుడే లేచి ఆడుతున్న చిన్న బాలుడు తెలియక ఆడుకుంటూ కట్టెల పొయ్యి వద్దకు వెళ్లి మండుతున్న కట్టను కాలుతో తొక్కడంతో ఉడుకుతున్న అన్నం గిన్నెకు కట్టే తగిలి ఎగిరిపడి బాలుడి పైన అన్నం తో పాటు గంజి పడడంతో ఒళ్ళు మొత్తం కాలింది. తీవ్ర గాయాలతో బాలుడు అల్లాడిపోతూ ఉండడంతో తల్లిదండ్రులు కోదాడలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అసలే పేద కుటుంబం కావడంతో రెక్కాడితే కానీ డొక్కడినే ఆ కుటుంబానికి పైసలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అప్పు తీసుకొని వచ్చి చిన్నారికి వైద్యం చేయిస్తున్నారు. ఇంకా వైద్యం చేయించాల్సి ఉండటంతో తల్లిదండ్రులు ఎవరైనా దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.గాయాలతో అల్లాడుతున్న చిన్నారిని చూసిన ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంత మవుతున్నారు.ఎవరైనా చిన్నారికి సహాయం చేయదలుచుకున్న వారు ఉంటే 9640709384 ఈ నెంబర్ ను సంప్రదించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



దాడులకు పాల్పడితే సహించేది లేదు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

అధికారాన్ని అడ్డం పెట్టుకొని అగ్రకులాలనేతలు బహుజనులపై ఆకృత చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదనీ బీఎస్‌పీ జిల్లా నాయకులు కేషబోయిన మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్ ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆదివారం ఆత్మకూరుఎస్ మండలం గట్టికల్ గ్రామంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్‌పై మంత్రి బంధువులు దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను రాత్రి మంత్రి క్యాంప్ కార్యాలయంలో షెల్టర్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బహుజనులపై అరాచకాలకు పాల్పడితే మూల్యంచెల్లించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లే సైదులు, భారీ అశోక్, ఎంపిటిసి మల్లయ్య చంద్రయ్య, రామనర్సు, కర్నాకర్, మహేష్,ఎంపీటీసీ చెరుకు ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట :దొరలు,పెత్తందారులు ఆకృత చర్యలకు పాల్పడితే రాజకీయ సమాధి కడతామని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు భీమయ్యగౌడ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆత్మకూరుఎస్ మండలం గట్టికల్‌లో బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్‌పై మంత్రి బంధువులు దాడికి పాల్పడడం దారుణమన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నకిరేకంటి వెంకన్న, పట్టణ అధ్యక్షులు గట్టు గోపి, ఉపేందర్,కళ్యాణి, లలిత, నాగయ్య, శోభా భాయ్, నవీన్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థపై గౌరవం పెరిగింది

నవతెలంగాణ-గరిడేపల్లి

చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడం పట్ల న్యాయవ్యవస్థపై మరింత గౌరవం పెరిగిందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి అన్నారు.సోమవారం గరిడేపల్లిలో చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణి చేశారు.మొదట మిర్యాలగూడ కోదాడు ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య, నాయకులు యనమదుల రామచంద్రావు, మాచర్ల రవి, పాతకోటి శ్రీనివాసరెడ్డి, పశ్యసీతారాంరెడ్డి,మామిడి సత్యనారాయణ.ఎర్రగొర్ల నరసింహ, బుడిగ శ్రీను,పాండు నాయక్, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా వాసవి సేన వారి ఆధ్వర్యంలో దాస నాగేశ్వరరావు సౌజన్యంతో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, వాసవి సేన అధ్యక్షులు ముక్క పృథ్వీకుమార్, మహిళా నాయకురాలు తమ్మన సుజాత తమననాగేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాఠశాల ఇన్‌చార్జి శ్రీనివాసరావు, మాతంగి ప్రభాకర్, దీనిరాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాదిగల మద్దతు సామేల్‌కే

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్‌కే మా మాదిగల మద్దతు అని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న అన్నారు.సోమవారం తిరుమలగిరి మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వ్యక్తి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే స్థానికుడైన మాదిగ సామాజికవర్గానికి చెందిన మందులసామేల్‌కు తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగ ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.పదేండ్లుగా తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అనేక రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా మాదిగల పై జరుగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులను నిరసిస్తూ నిస్వార్ధ పరుడైన ప్రజల మనిషి సౌమ్యుడు మందులసామేల్‌కు ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండల కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానించాయన్నారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరు శ్రీను,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడుపాక గంగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాముల, ఎమ్మార్పీ జిల్లా కార్యదర్శి కొండగడపల శ్రీను, ఎం ఎస్ పి జిల్లా కమిటీ నాయకులు రాంబాబు గౌడ్,సింధు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు పడిశాల ప్రశాంత్,ఎమ్మార్పీఎస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్షులు కూరెల్ల శ్రీరాములు,ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల ఇన్చార్జి ఎర్ర రాములు,ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల సీనియర్ నాయకులు పోలేపాక దాసు, అరవపల్లి మండల ఇన్చార్జి ఇటుకల చిరంజీవి,కందుకూరి చంద్రయ్య, రవి, మహేష్, బోడ సోమయ్య..మల్లెపాక గణేష్, అంబేద్కర్, మల్లేష్,తాటిపాముల సుధీర్, దేవరకొండ కృష్ణమూర్తి, గొల్ల సౌలు, దంతాలపల్లి యాకస్వామి,ధర్మారపు చరణ్, వడ్డేపల్లి యాదగిరి, కురెల్ల నరసింహ, దాసరి బిక్షం,చెరుకు అల్లయ్య, యాదగిరి కూరెల్ల నరసింహ, పల్లె నరసింహ, పోలపాక సుధాకర్,మల్లెపాక శీను, శ్రీకాంత్, ఐలపాక పరమేష్, అనీల్, తుడి ప్రవీణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తుంగతుర్తి మండలం మంచ్యాతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధరావత్ శ్రీను, భాస్కర్, సుధాకర్, చిరంజీవి, సుమన్, శేఖర్, లింగా, సంతోష్, సోమన్న, నవీన్, జనార్ధన్, వారితో పాటు పలువురు నాయకులు, నూతనకల్ మండలం తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మరికంటి మహేష్, నాగయ్య, బాశిపాక ఎంకన్న, లింగయ్య, ఈదుల వెంకన్న, ప్రశాంత్, బాబు, రాము, రవి, రమేష్ వారితో పాటు పలువురు నాయకులు, తెలంగాణ మాదిగ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు చుక్క శ్రీను, యువజన సంఘం విభాగం నాయకులు బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 250 మంది నాయకులు బీఆర్‌ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.నూతనంగా బీఆర్‌ఎస్‌లోకి చేరిన వారికి గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని , కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు కోరారు.సోమవారం మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం గడపగడపకు వెళ్లి నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాల గోవిందరెడ్డి,బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షులు పుట్ట గురువేందర్,బీఆర్ఆర్ నాయకులు అమరగానిఅబ్బులుగౌడ్,బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుఅమరగయులు, పుట్టవెంకటేశ్వర్లు, అమరగానిరామన్న, పుట్ట సతీష్, మండవ నాగరాజు, మండవచిన్ని, కొంగల వెంకన్న పాల్గొన్నారు.



కేటీఆర్ రోడ్ షోకు భువనగిరి నుండి బైక్ ర్యాలీ



నవతెలంగాణ -భువనగిరి

సోమవారం మంత్రి కేటీఆర్ వలిగొండ రోడ్ షో జయప్రదం చేయడానికి భువనగిరి నుండి టిఆర్ఎస్ నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి సమ్మె నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బబ్లు పెంట నితీష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.పట్టణంలో ప్రచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ పట్టణంలోని పలు వార్డులలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం సోమవారం నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నా పైళ్ల శేఖర్ రెడ్డి మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తెలిపారు. హనుమాన్ వాడలో ఈర్ల వెంకటేష్ కుక్కదూగు కృష్ణ, తుపాకుల శ్రీనివాస్ యాట మైసయ్య ఎర్రబోయిన శ్రీనివాస్, మేడబోయిన రాజు, కుశంగల జంగయ్య, మర్రిపల్లి వెంకటేశం ప్రచారం నిర్వహించారు.ఆరవ వార్డులో ములకల సత్యానారాయణ, నీల శ్రీనివాస్, తుమ్మల పాండు ప్రచారం నిర్వహించారు.

బ్యాలెట్ యూనిట్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పరిశీలన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాకు అదనంగా కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే జెండగే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. సోమవారం నాడు కలెక్టరేటు లోని ఇవిఎం యంత్రాల గోదాములో ప్రస్తుతం ఉన్న 442 బ్యాలెట్ యూనిట్లకు అదనంగా వచ్చిన మరో 400 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 842 బ్యాలెట్ యూనిట్లకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీటిని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు అలాట్ చేయడం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి నర్ల నర్సింగ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్,గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, బీబీనగర్ మాజీ ఎంపీపీ ఇసరపు అచ్చయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంభ ము అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, చీమలకొండూర్ సర్పంచ్ జిలుగు సతీష్ పవన్, వడాయిగూడెం మాజీ సర్పంచ్ రాసాల నర్సింహ యాదవ్, పక్కిర్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని బాలంపల్లి గ్రామ ఉపసర్పంచ్ మద్దూరి మధుసూధన్ రెడ్డి సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, గ్రామశాఖ అధ్యక్షుడు భువనగిరి వెంకటేష్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణారెడ్డి,వార్డు సభ్యుడు నేవూరి బాల్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, దూడల ప్రవీణ్, అందెల మల్లేష్ లు పాల్గొన్నారు.

జలాల్ పూర్, రేవణపల్లి గ్రామాలలో కుంభం ప్రచారం.

నవ తెలంగాణ భువనగిరి రూరల్

పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, రేవణపల్లి గ్రామాలలో సోమవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించి, చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు.

ఓడిపోతున్న శేఖర్ రెడ్డిని ఓదార్చడానికి ఈరోజు కేటీఆర్ నియోజకవర్గానికి వచ్చి రోడ్ షో నిర్వహిస్తుండగా నిరుద్యోగులు ఉద్యోగాలెక్కడ అని ప్రశ్నించినందుకు చెత్త నా కొడుకులు అని దూషించడం జరిగిందనీ, వీళ్ళ మాటలకు హద్దు అదుపు లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీని గెలిపించి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. రేవనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది నాయకులు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ , మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుంట్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న ప్రభుత్వం కెసిఆర్ అని అన్నారు. మరొకసారి కెసిఆర్ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,చిన్నం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

'పాత ఓపీసీ విధానం అమలు చేస్తాం'



నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాత ఓపీసీ విధానాన్ని అమలు చేస్తామని మున్సిపల్ మాజీ చైర్మెన్‌బర్రె జహంగీర్ తెలిపారు సోమవారం పట్టణంలోని 23వ వార్డు బ్రాహ్మణవాడ రెడ్డి వాడలో రిటైర్డ్ ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పడగల రేణుక నాయకులు పడగెల ప్రదీప్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు, బర్రె నరేందర్, దాసరి మధు, గోపెబాబు, నువ్వుల రాజు, భూషపాక మల్లేష్, పోకల నాగరాజు, బర్రె క్రాంతి పాల్గొన్నారు.

ఆలేరులో బీర్ల ఐలయ్యను గెలిపించండి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆలేరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న బీర్ల ఐలయ్యను గెలిపించాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. గొల్ల కురుమల మధ్య ఉన్న చిన్న సమస్యలను ఆసరా చేసుకుని అగ్ర కులాల వారు పన్నిన ఉచ్చుల్లో గొల్ల కురుమలు పడవద్దని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. యాదవులు పోటీ చేసిన చోట కురుమలు, కురుమలు పోటీ చేసిన దగ్గర యాదవులు పరస్పరం సహకరించుకుని ఓట్లేసి గెలిపించుకోవాలని తెలిపారు. యాదవులు, కురుమలు ఒకే వృత్తి, సంస్కృతీ, సంప్రదాయాలు కలిగిన వారు కనుక అన్నదమ్ముల వలె మెలగాలని కోరారు. ఆలేరు నియోజకవర్గంలోని యాదవ, కురుమ ఓటర్లందరూ ఐక్యంగా నిలబడి బీర్ల ఐలయ్యను గెలిపించుకోవాలని యాదవ సమాజానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రోడ్‌షోకు భారీగా తరలిన నాయకులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకులు ఎడ్ల వెంకట్ రెడ్డి , సమీబాయ్ ఆధ్వర్యంలో సోమవారం వలిగొండ లో జరిగే ఐటి మంత్రి కె టి ఆర్ మీటింగ్ కు భువనగిరిలో బి ఆర్ ఎస్ నాయకులు యువతతో భారీ ర్యాలీ నిర్వహించి, మీటింగ్ బయలుదేరి వెళ్లారు. వలిగొండ పట్టణంలో కూడా భారీ జన సైన్యంతో డోలువయిద్యాలతో భారీ ర్యాలీ తీసి కె టి ఆర్ మిటింగ్ లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు కారు గుర్తు పైన ఓటు వేయాలని కోరి, మరొక్కసారి భువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకొని భువనగిరి అబివృద్ధి ని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మైనార్టీ నాయకులు ఎం డి బబ్లు, బిఎన్ తిమ్మాపూర్ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు , గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్ గౌడ్ , ఉప సర్పంచ్ దర్శన్ రెడ్డి, వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్, దొంకేన అశోక్ లు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణానికి చెందిన నాయకులు సోమవారం పెద్ద కొండూరులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రుణం తీర్చుకోవాలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్కాల వెంకట్ కుమార్ గౌడ్,మార్గం నరసింహ,పాలెం కృష్ణ,జాల అంజయ్య,వర్కాల రఘురాం,జయరాం,శివ జయకృష్ణ,భానుప్రకాష్, పాలెం దినేష్, వంటల రవి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బొబ్బిళ్ళ మురళి,పెద్దగోని రమేష్ గౌడ్,వడ్డేపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యను గెలిపించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి .బీర్ల. ఐలయ్య గెలుపు కోరుతూ పట్టణంలోని పలు కాలనీలలోకాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, ఆలేరు అభివృద్ధికి బటలు వేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎలుగల. నరేందర్,ద్వారపు. శంకర్,ఎండి. బాబ, పాశా, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో దండు మల్కాపురం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండి సీరజ్ సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్,సోమ శ్రీధర్ రెడ్డి,సుక్క రవి,సిగ మహేష్ గౌడ్,పొట్లపల్లి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండ

మండల పరిధిలోని గోకారం గ్రామంలోని పంట కాలువ గోకారం గ్రామం నుండి జాలు కాలువ గ్రామం వరకు పంట కాలువ పూడికతీత పనులు దేవిస్ లేబరేటరీ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో సోమవారం పూడికతీత పనులను జా గ్రామ పంచాయతీ కార్యదర్శి అపర్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ దీవిస్ యాజమాన్యం రైతులకు ఉపయోగపడేటట్లు పంట కాలువ పూడికతీత పనులు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు ఆర్ అంకారావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన శ్రీ రాఘవేంద్ర కళాశాల

నవతెలంగాణ-తిరుమలగిరి

విజ్ఞాన విహారయాత్రలో భాగంగా తిరుమలగిరి మండలం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి బౌద్ధ క్షేత్రం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు.ఈసందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకులు గాదరబోయిన లింగయ్య మాట్లాడుతూ బౌద్ధులు జీవించిన నేల ఇదని, బ్రహ్మ లిపిలో శాసనం, బౌద్ధ పురాతన స్థలాలలో ఇది ఒక బౌద్ధ ప్రాంతమన్నారు.ఫణిగిరికి 2000 ఏండ్ల నాటి ఘన చరిత్ర ఉందన్నారు.దాదాపు 600 సంవత్సరాలకు పైగా క్రీస్తుపూర్వం 300 నుండి క్రీస్తుశకం 300 వరకు తెలుగు నాట ప్రభావవంతంగా వర్ధిల్లిన నిరూపమాన దర్శనం ఫణిగిరి బౌద్ధ క్షేత్రం అన్నారు. 2001 నుంచి 2007 వరకుఆరేండ్ల పాటు జరిగిన తవ్వకాల్లో మహాస్తూపం, చైతన్య గృహాలు, బుద్ధుని ప్రతిమలు బౌద్ధచిహ్నాలు శాతవాహన క్షేత్రాలు మహావీరుల నాణాలు, మట్టి సున్నపు బొమ్మలు ఈమధ్య చేపట్టిన తవ్వకాల్లో తొలిసారిగా 7వ రోమన్ చక్రవర్తి నెర్వ, సా. శ 96-98 విడుదల చేసిన 7.3 గ్రాముల బరువు గల బంగారు నాణెం బయటపడిందన్నారు.ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ ఫణిగిరి ఒక బౌద్ధ ప్రాంతం పాము పడగ కొండగా ప్రసిద్ధి చెందిన ఒక కొండపైన ఉంది.ఈ





కొండ ఆకారం పాము పడగను పోలి ఉండటం వల్ల దీనికి ఆ పేరు వచ్చిందన్నారు. ఇక్కడ పురాతన బౌద్ధ చైత్యారామపు అవశేషాలు లభించాయని పురావస్తు మ్యూజియంల శాఖ వారు ఒక ప్రాంతంలో తవ్వకాలు జరిపిన తర్వాత ఒక పెద్ద స్తూపం, రెండు పెద్ద సభ మందిరాలు బయటపడ్డాయన్నారు. ఈ ప్రాంతం పరిమాణాన్ని బట్టి ఒకప్పుడు ఇది బౌద్ధ కేంద్రంగా విరజిల్లిందని చెప్పుకోవ చ్చున్నారు.ఈ సముదాయంలో నేల మీద ఒక ప్రత్యేక ప్రాంతంలో ఉన్న పెద్ద పాదముద్రలు బుద్ధునివిగా భావిస్తున్నారన్నారు. కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇదే క్షేత్రంలో రెండో భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయం ఉండడం గొప్ప విశేషం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఇది కాకతీయుల కాలంలో ఎంతో పేరు ప్రతిష్టలతో జాతరలు నిర్వహించేవారన్నారు. రాతి కట్టడాలు, పెద్ద పెద్ద రాతి స్తంభాలు, కళ్యాణమండపం, కోనేరు, ఆంజనేయ స్వామి విగ్రహం, శివలింగం, నాగదేవత పచ్చని ప్రకృతితో అద్భుతంగా ఉందన్నారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంఘపాక ప్రభాకర్, అధ్యాపకులు వీరన్న,సురేందర్,శంకర్ వేమన, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ఉద్యమకారులను ఆశీర్వదించి గెలిపించండి

● కాంగ్రెస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్

నవతెలంగాణ-నూతనకల్

స్థానికుడు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడినైనా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ కోరారు.సోమవారం మండలపరిధిలోని వెంకెపెల్లి,చిల్పకుంట్ల, ఎడవెల్లి, తాళ్లసింగారం, సోమ్లాతండా,బక్కహేమ్లతండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.ఇసుక దందా, భూకబ్జాదారునికి, ఆత్మగౌరవానికి జరిగే ఎన్నికల పోటీలో స్థానికుడినైనా తనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. పోరాడి సాధించు కున్న తెలంగాణలో కుటుంబపాలన కొనసాగుతుందని, ఈ పాలన అంతం కోసం రాష్ట్రంలో



కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి సమక్షంలో బండారు లింగారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో చిల్పకుంట్ల సింగిల్‌విండో మాజీ చైర్మెన్ బాణాల సత్యనారాయణతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.వెంకేపల్లి గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారికి సామేల్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహిళా జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మహేశ్వరం చంద్రకళ, జిల్లా నాయకులు కళ్ళం కృష్ణారెడ్డి, కట్ట మల్లారెడ్డి, సర్పంచులు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీలు పన్నాల రమామల్లారెడ్డి, తండు రేణుక, మండల నాయకులు ఎమ్మారెడ్డి,మహేష్‌రెడ్డి, తోణుకునూరు సైదులు గౌడ్,బయ్యాగంగయ్య, బాణాల సుదర్శన్‌రెడ్డి, జట్టంగి గణేష్, బత్తుల నాగమల్లు, పెద్దింటి మోహన్‌రెడ్డి, కుంటచంద్రారెడ్డి, తండు సత్యనారాయణ, ఎలిమినేటి కృష్ణ, ప్రశాంత్, మద్రు ప్రసాదరావు, ఏనుగతల సోమయ్య పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించి గెలిపించినట్టయితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని అన్నారం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఓట్ల కోసం వచ్చే నాయకులకు కాకుండా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసి, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధిలో తీర్చిదిద్దిన డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోగుల రామకృష్ణారెడ్డి,ఎంపీటీసీ వంటల కృష్ణ, దొంగరి శ్రీనివాస్, జటంగి సత్యనారాయణ,వీరారెడ్డి, మజీద్ ,మట్టిపల్లి వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి,ఉప్పుల సైదులు,పోతరాజు, రేగటి శ్రీనివాస్ ,కడెం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దొరలకు రాజకీయ సమాధి కడతాం

నవతెలంగాణ-చివ్వెంల

దొరలకు రాజకీయ సమాధి కడతామని యాదవ సంఘం విద్యావంతుల వేదిక లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుంకర బోయిన రాజు, బీఎస్పీ జిల్లా నాయకులు దేశబోయిన సురేష్ అన్నారు. సోమవారం చివ్వెంల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మూతికి నల్లగుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ,ఆదివారం ఆత్మకూరు(ఎస్),మండలం గటికల్లు గ్రామంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్‌పై దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, ప్రవీణ్, సాయి, జానయ్య, స్టాలిన్, శ్యామ్, కృష్ణ, శ్రీకాంత్, మధు, ఉపేందర్, కిరణ్, సారయ్య, నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బెయిల్ మంజూరు కావడంపై టీడీపీ శ్రేణుల హర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్

టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరవధిక బేయిల్ మంజూరు చేయడంపై సోమవారం పట్టణంలోని టిడిపి శ్రేణులు ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసి పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ప్రధాన కూడలి వద్ద బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా సైదేశ్వర రావు మాట్లాడుతూ...ఈ తీర్పు ప్రతిపక్ష నేతలపై ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించే ప్రభుత్వాలకి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ తీర్పు ద్వారా ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింతగా పెరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరి సూర్యం,రాష్ట్ర కార్యదర్శి బయ్యానారాయణ, పార్లమెంటు కార్యదర్శి కొల్లు నర్సయ్య,రాష్ట్ర మహిళాకార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ శ్రీనివాసరావు ,పిట్టలశోబన్ బాబు,బూరుగడ్డ థామస్,ఉప్పుగండ్లశ్రీనివాసరావు, చాపల శ్రీనివాస్, సోమపంగు సహదేవు, కొల్లుసత్యనారాయణ, సజ్జారామెహన్,షేక్ బాబా,చల్లాబాబు ,ఏటుకూరిసురేష్,రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపినబీఆర్ఎస్‌కే మా ఓటు

నవతెలంగాణ- తిరుమలగిరి

చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే, గాదరి కిషోర్‌కుమార్ కే మా ఓటు అని తిరుమలగిరి మండలం చేనేత కార్మికుల సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత కార్మికులను గతంలో ఏ ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతున్న బీఆ ర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరువతో చేనేత శాఖ మంత్రి కేటీఆర్ అధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.కార్మికులను పొదుపు మార్గంలో పయనింప చేస్తూ త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా ఒక చేనేత కుటుంబానికి నెలకు రూ.4 వేలు జమ చేస్తుందన్నారు.మన కులవృత్తిని అంతరించి పోకుండా కాపాడుతున్న కేసీఆర్‌కు పద్మశాలి కులబాంధవ్యులంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వందేండ్ల రాధమ్మ

● ఓటు వేయటానికి సిద్ధమంటున్న వైనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ కెఎల్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న జలగం రాధమ్మకు 100 యెండ్ల వయసు ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన మొదటి (1951-52) రెండవ (1956-57) సార్వత్రిక ఎన్నికల నుండి ఓటు వేస్తు వస్తుంది. రేపు నవంబర్ 30 న జరగబోయే తెలంగాణ ఎన్నికల్లో కూడ పాల్గొనటానికి సిద్ధంగా ఉంది. నైజాం తెలంగాణ లో పుట్టి, స్వతంత్ర భారతం లోని తెలంగాణ రాష్టం లో పెరిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్తిరపడి, నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో శేష జీవితం గడుపుతున్న రాధమ్మ ఆరొగ్యం బాగున్న, లేకున్నా ఇప్పటివరకు ఓటు హక్కు వినియోగించుకోవటం మాత్రం మరచి పోకుండా నేటి యువతకు స్పూర్తి దాయకంగా ఉంటుంది. సుర్యాపేట జిల్లాలోని నశింపేట గ్రామం నుండి తన ఓటు హక్కు వినియెాగించుకోవటం మొదలు పెట్టి వరంగల్ జిల్లాలోని కేసముద్రం, బేతోలు, మేడపల్లి సుర్యాపేట జిల్లాలోని వెంకట్రామపురం వరకు అనేక సార్లు తన ఓటు హక్కుని వినియోగించుకుంది. నాటి కాంగ్రెస్ పాలన నుండి నేటి కెసీఅర్ పాలన వరకు అన్ని విషయాలపై పూర్తి ఆలోచన ఉన్న రాధమ్మ ఇప్పటికి తనకు నచ్చిన వారికి మాత్రమే ఓటు వేస్తుంది.



కాంగ్రెస్ గెలుపు.... తెలంగాణ అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ గెలుపుతోనే తెలంగాణ అభివృద్ధి మలుపు తిరుగుతుందని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గండమల్ల వినోద్‌రావు అన్నారు.ఈ సందర్భంగా వారు తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు 100 మంది రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. వీరిలో టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్, సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి పులిగిల్ల వీరమల్లు యాదవ్,సమాచార పౌర సంబంధాల శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్,జేఏసీ నాయకులు సోమశేఖర్, సతీష్, భూషణ్, రాంబాబు, శ్రీను, నరేష్, సంపత్, వీరేందర్, శ్రీను, రఘు, సైదులు, గౌతం, మహేష్, భరత్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నాగారం

నాగారం కెనరా బ్యాంక్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ ఏజీఎం శాంతికుమార్ అన్నారు.సోమవారం కెనరా బ్యాంక్ నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని రైతులకు ప్రజలకు కెనరా బ్యాంకు సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డీఎంలు సంజీవ్‌కుమార్, అనంతగుప్తా,మేనేజర్‌బాలాజీ, క్యాష ి యర్‌ప్రవీణ్ కుమార్,ఆఫీసర్లు బీచ్యాప్రతీక్, సుబీన్, క్లర్క్ విజయ్, సిబ్బంది భార్గవ్, కిశోర్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

తొమ్మిదేండ్లుగా అయ్యప్ప స్వాములకు గాలి రమేశ్‌నాయుడు అన్నదాన సన్నిధానంలో అన్నదానాలు చేయడం అభినందనీయమని పట్టణ సీఐ రాము అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో రమేశ్‌నాయుడు బ్రదర్స్‌స్థలంలో అన్నదాన కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాజీ వార్డు కౌన్సిలర్ సీతారాంసింగ్, యువజన నాయకులు గడ్డం సూర్యరెడ్డి,రంగా, గురుస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముస్లింల సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కారు గుర్తుకు వేసి గెలిపించాలని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ కోరారు.మండలకేంద్రంలో సోమవారం జిల్లా మైనార్టీ నాయకులు రియాజ్, మౌలానా షాహిద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలకేంద్రంలోని ముస్లిముల చిరకాల కోరికయినా ఖబ్రస్తాన్, ఈద్గా ఏర్పాటుకు, అనంతరం గ్రామంలో పీర్ల చావడికి, ఇమామ్ సాబ్, మోజాన్ సాబ్ లకు నెల నెల జీతాలు ఇస్తున్న, ప్రతి రంజాన్ నెల రంజాన్ తోఫా ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, ఊరుకొండ రాధాకృష్ణ, మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ సుభాని, గ్రామశాఖ ఒగ్గు గోపి, గ్రామశాఖ కార్యదర్శి షేక్ రహమాన్, లతీఫ్, సయ్యద్, నసీర్, లాలు, అజ్మీరా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని మొండిచింతతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు లావుడ్య మహేష్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ రవి, వార్డు సభ్యులు సైదమ్మ, బుజ్జి, నాయకులు పుల్‌సింగ్,గోపి, పింగ్య, కంద్య, సోమన్న, స్వామి, బికోజి, జింతా వారితో పాటు 50 మంది నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు.